ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

12.8.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 64 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



# పార్లమెంట్‌లో అదే రభస

బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు.. ఉభయ సభలు వాయిదా

## అనుమానాల నివృత్తిపై భేటీకి ఈసీ సమ్మతి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

మిగతా 4 లో



## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

ఎంపీల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
ర్యాలీని అడ్డుకుని తరలించిన పోలీసులు

04

## రాహుల్ అరెస్ట్

మల్లికార్జున ఖర్గే, ప్రియాంక, పలువురు ఎంపీలు సైతం



## కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటు



02

## కలెక్టర్ సార్ వస్తున్నారని.. దివ్యాంగుడిని ఈడ్చేసిన పోలీస్!

జగిత్యాల కలెక్టరేట్‌లో అమానవీయ ఘటన


- కళ్లముందే కనిపించినా పట్టించుకోని కలెక్టర్
- జగిత్యాల కలెక్టర్ పై విమర్శల వెల్లువ
- ప్రజావాణిలో 'వినతుల పరిష్కారం'పై నీలినీడలు

05



# బ్యూరోక్రసీదే కీ రోల్

సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపిక కావాలి




- ఇంటర్వ్యూకి క్వాలిఫై అయితే లక్ష ఆర్థిక సాయం.. ఢిల్లీలో వసతులు
- రాష్ట్రానికి హ్యూమన్‌రీసోర్స్ బలమైన పెట్టుబడి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకం కింద సివిల్స్-2025లో మె యిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభ యహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు.

మిగతా 2 లో

# ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం



03

కేటీఆర్, హరీష్‌రావుతో మంతనాలు
కాళేశ్వరం, తదితర అంశాలపై చర్చ
బీజేపీలో విలీనం అంటూ వస్తున్న వార్తలపై ఆరా



## మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు.

.. వివరాలు 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టు ఊరట

ఎన్నికల కేసును కొట్టివేత

.. వివరాలు 2లో



03

## హైదరాబాద్‌లో మరోమారు వర్షం



## కాళేశ్వరంపై డీఎస్పీ నివేదికే ముఖ్యం

02

- స్పీకర్ పరిధిలో ఎమ్మెల్యేల వ్యవహారం
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

## లోక్‌సభ ముందుకు కొత్త ఆదాయ పన్ను చట్టం

02





# సీఎంతో పీసీసీ చీఫ్ భేటీ

**బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ**

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

**హైదరాబాద్, ఆగస్టు 11:** సీఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 11:** తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

**ఆయన ఆరోగ్యంపై ఆందోళనగా ఉంది**

**హోంమంత్రికి శివసేన ఎంపీ లేఖ**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ చెప్పాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను శివసేన నేత సంజయ్ రౌత్ కోరారు. ఆయనతో సంప్రందించాలని చూసినా ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్ క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు సంజయ్ వెల్లడించారు. సుప్రీం కోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు తెలిపారు.



# బ్యూరోక్రసీదే కీ రోల్

మొదటి పేజీ తరువాయి

ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళు న్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణకి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

**ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు**

**తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు**

**ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ఢిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# లోక్‌సభ ముందుకు కొత్త ఆదాయ పన్ను చట్టం

**ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్**


**న్యూఢిల్లీ,ఆగస్టు11:** కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను (నం.2) బిల్లు-2025ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఈ బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపించింది. కమిటీ-ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. దానికి అనుగుణంగా నవీకరించి మరోసారి లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. అదేవిధంగా టాక్సేషన్ చట్టాల (సవరణ) బిల్లునూ ప్రవేశపెట్టింది. సెలెక్ట్ కమిటీ-సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

# కాళేశ్వరంపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

**మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు**

**స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం**

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**కరీంనగర్, ఆగస్టు 11:** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం

- కేటీఆర్, హరీష్‌రావుతో మంతనాలు
- కాళేశ్వరం, తదితర అంశాలపై చర్చ
- బీజేపీలో విలీనం అంటూ వస్తున్న వార్తలపై ఆరా



**గజ్వేల్,ఆగస్ట్11 :** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ నుంచి పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తో పాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు

- సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి
- కలసి చర్చించుకోవాలని కార్మిక సంఘాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచన



**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్-ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

- సహాయక బృందాలు అప్రమత్తం
- అలర్ట్‌గా ఉండాలని హెచ్చరిక
- ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన



**హైదరాబాద్,ఆగస్ట్11:** హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది.ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు- ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. రానున్న నాలుగైదు రోజులపాటు- హైదరాబాద్ తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

## రాహుల్‌కు కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్, ఆగస్ట్ 11:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు- చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు. ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ చేసింది కూడా ఓటు- చోరీ కాదా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 420 హామీలు 100 రోజుల్లోపు అమలు చేస్తామని చెప్పి గెలిచి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ఉండటం ఓటు- చోరీ కిందకి రాదా అని మండిపడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు- చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో మీరు చేసేది ఎంటి అని నిలదీశారు.

# మంత్రి కొండా సురేఖ ఇంటి ముట్టడి




**హనుమకొండ,ఆగస్ట్11:** హనుమకొండలోని రామ్‌నగర్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంత్రి ఇంటిని ముట్టడించారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మంత్రి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా సుబేదారి పోలీసులు వారిని అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# ఔటర్‌పై వాహనం ఢీకొని ముగ్గురు కార్మికుల మృతి



**హైదరాబాద్,ఆగస్ట్11 :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకుంది. ఔటర్‌పై పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. మృతులు ఒడిశాకు చెందిన నారాయ(28), చెక్‌మోహన్(24), జైరామ్(32)గా గుర్తించారు. గాజువాక నుంచి సెల్‌ఫోన్ టవర్ సామగ్రితో వాహనం షామీర్‌పేట్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. వాహనం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# గొలుసు దొంగతనాల దొంగ అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్ట్ 11 :** మద్యం బెట్టింగ్‌లకు అలవాటు పడి గొలుసు దొంగతానలు చేస్తున్న లవరాజు దొంగను సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.7,70,000 విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డీఎస్పీ జావెద్ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా శంఖవరం మండలం జగ్గంపేటకు చెందిన కోరుప్రోలు లవరాజు(23) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పరిధి సూరారంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస అయ్యాడు. వీటన్నింటికీ తనకు వచ్చే జీతం సరిపోకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. రద్దీగా ఉన్న రైళ్లను ఎంపిక చేసుకుని మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలించడం మొదలుపెట్టాడు. తద్వారా వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో పెట్టాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి 26న సింహపురి ఎక్స్‌ప్రెస్, ఆగస్టు 2న గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బంగారు గొలుసులు చోరీ చేశాడు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడని డీఎస్పీ వెల్లడించారు.

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



## సంపాదకీయం



# ఎన్నికల సంస్కరణలే శరణ్యం!

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# పార్లమెంట్‌లో అదే రభస

- బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు
- ఉభయ సభలు వాయిదా
- అనుమానాల నివృత్తిపై భేటీకి సమ్మతి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

## ఎంపీల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
## ర్యాలీని అడ్డుకుని తరలించిన పోలీసులు






**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్లు దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# ఎంపీలకు మరో కొత్త నివాస సముదాయం



## ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 11:** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# కాగ్ త్రైమాసిక నివేదిక

## ఆదాయం తగ్గడంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# రాహుల్ అరెస్ట్

**ఢిల్లీ, ఆగస్టు 11:** కూటమి ఎంపీలు పార్లమెంటు నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు తలపెట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకుదారి తీసింది. ఎంపీలు ఈసీ కార్యాలయం వైపు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది ఈ క్రమంలో లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల చోరీ జరి గిందని ఆరోపిస్తూ ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు నుంచి ప్లకార్డు లు చేబూని ర్యాలీ ప్రారంభించారు. పార్లమెంటు స్ట్రీట్ లోనే విపక్ష ఎంపీలను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళన కారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తోపులాట కూడా జరిగింది. దీంతో సమాజ్ వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్, మరికొందరు ఎంపీలు బారికేడ్లను దూకి ఈసీ ఆపీసు వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని పోలీసులు ని లువరించి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు ఈసీ చోర్ హై.. చోర్ హై అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో హిందీ, ఇంగ్లీష్ తో పాటు మరాఠీ, తమిళ్, బెంగాలీ భాషల్లో ప్లకార్డ్స్, పోస్టర్లు ప్రదర్శించారు. అక్కడ కాస్త గందరగోళం, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకొని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 12 ఆగస్టు 2025 | కరీంనగర్ | 5

# కలెక్టర్ సార్ వస్తున్నారని..

# దివ్యాంగుడిని ఈడ్చేసిన పోలీస్!

## జగిత్యాల కలెక్టరేట్‌లో అమానవీయ ఘటన










- కళ్లముందే కనిపించినా పట్టించుకోని కలెక్టర్
- గత వారం ప్రజావాణిలో 'నేలపై పడుకుని' నిరసన
- మాజీ ఎంఎల్సీ జీవన్ రెడ్డి దృష్టికి వచ్చినా చర్యలేవీ?
- అమానవీయ వీడియో వైరల్
- జగిత్యాల కలెక్టర్ పై విమర్శల వెల్లువ
- ప్రజావాణిలో 'వినతుల పరిష్కారం'పై నీలినీడలు

ప్రజావాణి ఈ పేరు వింటేనే పౌరుల వాణిని వినే వేదిక అని అనిపిస్తుంది.! కానీ.. జగిత్యాల కలెక్టరేట్‌లో సోమవారం చోటుచేసుకున్న ఘటన, ఈ భావనకు పూర్తిగా విరుద్ధమని స్పష్టమవుతోంది.మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగుడు మరిపెల్లి.రాజ గంగారాం, తన ఇంటి సమస్యతో ఆశతో వచ్చి.. అవమానంతో వెళ్లాడు.! సమస్యను వివరించే అవకాశం రాకముందే, "కలెక్టర్ వస్తున్నారు" అన్న ఒక్క మాటతో విధి నిర్వర్తన పేరిట ఒక కానిస్టేబుల్ అతన్ని 'వీల్‌చెయిర్'తోనే ఈడ్చేయడం, అక్కడున్న అందరి మనసును కలచివేసింది.!ఈ అమానవీయ ఘటన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కళ్ల నిండా చూసి కూడా పట్టించుకోకుండా 'వినతుల స్వీకరణ'కు వెళ్లిపోతున్న వీడియో ఒకటి 'సోషల్ మీడియా'లో వైరల్ గా మారి తెగ చక్కర్లు కొడుతోంది.! దీనిపై మానవత్వమున్న జనాలు.. ప్రతిపక్ష రాజకీయ నాయకులు.. నెటిజన్ల నుంచి 'కలెక్టర్'పై..సంఘటనకు కారణమైన వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.!

- నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య)

## ఇదేనా.? ప్రజాపాలనంటే.!?

జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన అమానవీయ ఘటన సోషల్ మీడియాలో వైరలవుతుండడంతో.. దీనిపై జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా జగిత్యాల జిల్లా కలెక్టర్‌పై ఫైర్ అయ్యారు. ప్రజాపాలన అంటే ఇదేనా? అంటూ ఆమె ప్రశ్నించారు. ప్రజావాణిలో గోడు చెప్పుకునేందుకు వచ్చిన దివ్యాంగుడిని కలెక్టర్ ఎదుటే ఈడ్చి వీల్ చైర్ నుంచి కిందపడేసి లాక్కెళ్లడం అత్యంత దుర్మార్గం అని తెలిపారు. ఈ ఘటన కు బాధ్యుడైన కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, తన కళ్లెదుటే ఇంతటి దారుణం జరుగుతున్నా స్పందించని జగిత్యాల కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# ప్రతి అర్జీదారుని పట్ల మానవీయ కోణంలో స్పందిస్తాం

### కలెక్టరేటులో దివ్యాంగుడిని ఈడ్చుకెళ్లారని వస్తున్న వార్తపై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందన



**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** 'ప్రజావాణి'కి వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడు, వృద్ధులు దివ్యాంగుల విషయంలో మానవీయ కోణంలో స్పందిస్తున్నామని, ప్రతి దరఖాస్తుదారు సమస్య వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణిలో ప్రజలందరి నుండి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మర్రిపెల్లి రాజ గంగారాం ప్రజావాణికి వచ్చారు. తనకు 2014లో 'నల్లా కనెక్షన్' మంజూరైందని, స్థానిక వ్యక్తి అభ్యంతరం కారణంగా కనెక్షన్ ఏర్పాటు కాలేదని దరఖాస్తు చేశారు. ఈ విషయమై అధికారులు విచారించగా పిటిషనర్ రాజ గంగారం ఇంటికి ముందు, వెనుక రెండు అప్రోచ్ రోడ్లు ఉన్నాయి. ఇంటికి ముందు గల రోడ్డు పంచాయతీరాజ్ శాఖకు చెందినది. వెనుక అప్రోచ్ రోడ్డు పక్కనే ఉన్న గృహయజమానులకు (ప్రైవేట్ ఆస్తి) సంబంధించినది. వారందరూ దరఖాస్తుదారుని బంధువులు అని తేలింది.పంచాయత్ రాజ్ రోడ్డు నుండి 'నల్లా కనెక్షన్' లైన్ అందుబాటులో ఉంది. ఈ లైన్ నుండి నల్లా కనెక్షన్ ఇస్తామని రాజా గంగారాంకు పదేపదే తెలియజేసినట్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు.కానీ పంచాయతీ రోడ్డు నుండి నల్లా కనెక్షన్ తీసుకునేందుకు పిటిషనర్ రాజ గంగారం ఇష్టపడటం లేదు. ఇంటి వెనుక వైపు నుండి అనగా ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన స్థలం నుండి కనెక్షన్‌ను కోరుతున్నారు.ఈ విషయంలో ప్రజావాణి సమయంలో దరఖాస్తుదారుడి పిటిషన్‌ను స్వీకరించడం జరిగింది. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరిస్తారని ఆయనకు తెలియజేశారు. అధికారులు సర్ది చెప్పినప్పటికి వినకుండా తన పిటిషన్ పరిష్కారమయ్యే వరకు ఇక్కడి నుండి కదలనని చెప్పి నేలపై కూర్చొని ఉన్నాడు.దాదాపు 30 నుండి 45 నిమిషాలు అతను నేలపై కూర్చున్నాడు. ఆ తర్వాత అతన్ని ఒక వైపు కూర్చోమని అధికారులు అభ్యర్థించారు. కానీ అతను కదలడానికి ఇష్టపడలేదు.ఈ క్రమంలో ప్రజావాణి లో ఇతర దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా రాజ గంగారామ్ ను పక్కనే ఉన్న వెయిటింగ్ హాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించడం జరిగింది. ఈ సంఘటనపై విచారణ జరిపి సంబంధిత కానిస్టేబుల్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగింది.ఆ సంఘటన తర్వాత స్వయంగా నేను (జిల్లా కలెక్టర్) సంబంధిత వ్యక్తి రాజా గంగారాం భార్యతో మాట్లాడాను. అదేవిధంగా ఆర్డీఓ ఆమె ఇంటికి వెళ్లి (2) రోజుల్లో సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. కావున ఇందులో ఎటువంటి వివాదాలకూ తావు లేదని, పిటిషనర్ల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.

## గోడు చెప్పుకుందామని వస్తే..

జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు తన గోడు చెప్పుకుందామని వచ్చిన మల్లాపూర్ మండలం ముత్యం పేటకు చెందిన రాజ గంగారం అనే దివ్యాంగుడిని అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్.. ఇతర కలెక్టరేట్ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించి బలవంతంగా 'వీల్ చైర్' తో సహా బయటకు లాక్కెళ్లారు. అయినప్పటికీ రాజగంగారం 'పాక్కుంటూ.. దేక్కుంటూ..'డోర్ ఎదురుగా పడుకుని నిరసన తెలిపాడు. సరిగ్గా అదే సమయంలో కలెక్టర్ సత్యప్రసాద్ రావడంతో విధుల్లో ఉన్న సిబ్బంది దివ్యాంగుడిని పక్కకు జరుపడంతో కలెక్టర్ లోపలికి వెళ్లారు.



## ఎనిమిది సంవత్సరాలుగా..

కాగా.. ఇదే వ్యక్తి పోయిన సోమవారం తనకు ఉన్న దారి సమస్య తీర్చాలని కలెక్టరేట్లో పడుకుని నిరసన వ్యక్తం చేశాడు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మర్రిపెల్లి రాజ గంగారాం గత ఎనిమిది సంవత్సరాలుగా తీవ్ర మనోవేదనకు గురవుతున్నట్లు తెలిపాడు. తను నిర్మించుకున్న ఇల్లుకు అడ్డుగా గోడ నిర్మించి ఇబ్బందులకు గురి చేశారని, ఈ విషయంపై అధికారులకు విన్నవించగా.. తాత్కాలికంగా 'తొలగించినప్పటికీ' మళ్ళీ అదే విధంగా గోడ కట్టి, నల్ల కలెక్షన్ ఇవ్వకుండా దారి నడవకుండా ఇబ్బంది చేస్తున్నారని వాపోయాడు. గత 8 సంవత్సరాలుగా ఆర్టీవో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆఫీస్‌ల చుట్టూ దివ్యాంగుడై ఉండి తిరుగుతు నరకయాతన అనుభవిస్తున్నట్లు తెలిపారు. ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని గత సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో "నేల పై "పడుకుని నిరసన వ్యక్తం చేశాడు. దీంతో అక్కడున్న పోలీసు సిబ్బంది బాధితుని వద్దకు చేరుకొని అధికారుల వద్దకు వెళ్లేందుకు అవకాశం కల్పించారు.కలెక్టరేట్ అధికారులు హామీ ఇవ్వడంతో నిరసన విరమించాడు.అదే సమయంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా అక్కడికి రావడంతో తన 'గోడ గురించి గోడు' వెళ్లబోసుకున్నాడు.దీనికి ఆయన స్పందిస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

## దివ్యాంగుడి కోసం దిగొచ్చిన.. సిరిసిల్ల జిల్లా కలెక్టర్





2022 ఆగష్టు -9న సిరిసిల్ల కలెక్టరేట్ లో జరిగిన ఉదంతంలో ఈ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అప్పుడు సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్‌గా అదే ప్రజావాణిలో 'వినతుల స్వీకరణ'చేస్తున్నారు. అప్పుడు.. నడవలేని స్థితిలో ఉన్న ఒక దివ్యాంగుడు తన సమస్యను చెప్పుకునేందుకు ప్రజావాణికి వచ్చాడు. అది చూసిన అప్పటి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వెంటనే తన సీటు లోంచి లేచి అతడి దగ్గరకు వచ్చి అతని సమస్యను అడిగి తెలుసుకున్నారు. తంగల్లపల్లి మండలం బస్వాపూర్ కు చెందిన కర్నె.సంజీవ్ తాను పుట్టుకతో దివ్యాంగుడనని..తన తల్లే తనను పోషిస్తోందని..తాము నివసించే పాత ఇళ్లు వర్షానికి కూలిపోయింది..డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు విన్నవించుకున్నారు.వెంటనే కలెక్టర్ అతని విన్నపాన్ని పరిశీలించాలని ఆదేశించారు.కాగా..ఆ సమయంలో ఉన్న అదనపు కలెక్టర్ సత్యప్రసాద్.. ఇప్పుడు జగిత్యాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ కలెక్టర్‌కి.. ఈ కలెక్టర్‌కి మానవత్వం చూపడంలో మరీ ఇంత వివక్షా.?

**ఇది కేవలం ఒక వ్యక్తి అవమానం కాదు, బలహీన వర్గాల పట్ల వ్యవస్థలో ఉన్న మానవీయత లోపానికి ప్రతిబింబం. దివ్యాంగుల గౌరవం, హక్కులు రక్షించేందుకు చట్టాలు, పథకాలు ఉన్నా, అమలుస్థాయిలో ఇలాంటి నిర్లక్ష్యం, నిర్దాక్షిణ్యం కొనసాగితే వాటి ప్రయోజనం ఏమిటి.? అధికారుల కళ్లలో కేవలం "విధి నిర్వర్తన" మాత్రమే కనబడితే, పౌరుల గౌరవం, భావోద్వేగాలు కనబడకపోతే, 'ప్రజావాణి' వంటి వేదికలు సమస్య పరిష్కారం కంటే సమస్యలనే పెంచుతాయి. ఈ ఘటన, విధుల కంటే మానవత్వం ముందువరుసలో ఉండాలని గుర్తుచేసే ఘోర హెచ్చరిక అని చెప్పక తప్పదు.!!**

# 24 గంటల్లో అతనికి పరిష్కారం చూపండి

### మెట్‌పల్లి ఆర్డీఓకు మంత్రి అడ్లూరి ఫోన్



దివ్యాంగుడైన రాజగంగారాం విషయంపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. వెంటనే మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్‌తో మంత్రి ఫోన్లో మాట్లాడారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నేరుగా రాజగంగారాం ఇంటికి వెళ్లి ఈ విషయంలో విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 24 గంటల్లో పరిష్కారం చూపి తనకు వ్యక్తిగతంగా తెలియపరచాలన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తాను అధికారులతో మాట్లాడతానని, వారి కుటుంబ సభ్యులకు తన మాటగా చెప్పాలని ఆర్డీవోకు తెలిపారు. కాగా దివ్యాంగుడికి ఎదురైన సమస్య పట్ల మంత్రి స్పందించిన తీరు పై పలువురు 'శభాష్-మినిస్టర్' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







# దీర్ఘసుమంగళీభవ


## నేడు 'మంగళగౌరీ వ్రతం'

- గాజులు 'అమ్మవారికి ఆరాధనా పూర్వక ఆచారం
- ముత్తైదువులకు గౌరవం
- పుట్టింటి ఆడబిడ్డలకు కానుకల సంప్రదాయం
- మహిళలకు 'గాజులు' ముచ్చటైన సంబరం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** శ్రావణ మాసంలో ప్రతి మంగళవారం పార్వతీ దేవిని (మంగళ గౌరీ) ఆరాధిస్తారు. వివాహమైన స్త్రీలు మంగళ గౌరీ వ్రతం ఆచరించడం వల్ల తమ భర్త దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ ఈ వ్రతం ఆచరిస్తారు. అలాగే పెళ్లి కాని స్త్రీలు మంచి భాగస్వామి కోసం మంగళ గౌరీ వ్రతాన్ని పాటిస్తారు. శ్రావణ మాసంలో వచ్చే మంగళవారాలు ఎంతో విశిష్టమైనవి. మహిళలు మంగళవారం రోజు మంగళ గౌరీ వ్రతం లేదా పూజ చేస్తారు. పార్వతి దేవికి మరోపేరు గౌరీ. కాబట్టి ఈ మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని ప్రశస్తి. అయితే.. ఈ మంగళ గౌరీ వ్రతం గురించి స్వయంగా శ్రీకృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు నారద పురాణం చెబుతుంది. శ్రావణ మాసంలో ప్రతి మంగళవారం కొత్తగా పెళ్లయిన స్త్రీలు మాంగల్యానికి అధిదేవత అయిన గౌరీ దేవిని ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. తమ మాంగళ్యాన్ని పది కాలాలపాటు పచ్చగా కాపాడమని కోరుతూ వివాహమైన ఏడాది నుంచి ఐదేళ్ల పాటు ఆచరించే వ్రతమే మంగళ గౌరీ వ్రతం. అయితే.. ఈ సందర్భంగా 'ముత్తైదువలు' అమ్మవారికి 'గాజుల'తో అలంకరించి ముచ్చటైన వేడుక జరిపిస్తారు. మహిళలు పరస్పరం గాజులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇంటి ఆడి బిడ్డలకు..వరసైన వదిన-మరదల్లకు 'గాజులేసి-పుట్టింటి గౌరవాన్ని'అందించి ఇనుమడింపజేసి ఆనందిస్తారు.!

### స్త్రీ ధరించే గాజుల మహత్యం



సౌభాగ్యం.. ఆరోగ్యం.. సాంప్రదాయం! స్త్రీల జీవితంలో గాజులు కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, అవి సంస్కృతి, సంప్రదాయం, సౌభాగ్యం, ఆరోగ్యానికి ప్రతీకలు. గాజుల గురించి విలువైన సమాచారం వాటి ప్రాముఖ్యతను చక్కగా వివరిస్తుంది. గాజులు - సాంప్రదాయం, అందం కూడా అంటారు మా.!

### శాస్త్ర సూచన

ఎంత ధనవంతులైనా, రెండు చేతుల నిండా బంగారు గాజులు వేసుకున్నా, ఒక్కొక్క చేతికి కనీసం రెండేసి మట్టి (గాజు) గాజులు ధరించాలని శాస్త్రం చెబుతోంది.



### ఆరాధనలో స్థానం

అమ్మవారి పూజల్లో పసుపు, కుంకుమలతో పాటు గాజులను కూడా ఉంచి పూజించడం మన ఆచారం.

### ముత్తయిదువులకు గౌరవం

ముత్తైదువులకు గాజులిచ్చి గౌరవించే సాంప్రదాయం మనది. ఇది వారికి దీర్ఘ సుమంగళి భావాన్ని, ఆశీర్వాదాన్ని సూచిస్తుంది.

### ప్రేమానురాగాలకు ప్రతీక

ఎంత పేదింటి అన్నయినా, చెల్లెలిని చూడడానికి వచ్చి తిరిగి వెడుతున్నప్పుడు, ఓ పదో, పరకో చేతిలోపెట్టి, 'గాజులేయించకోమ్మా' అనడం అనేది ప్రేమ, బాధ్యత మరియు సంస్కృతిలో గాజులకు ఉన్న స్థానాన్ని తెలియజేస్తుంది.

### సౌందర్యంలో భాగం

స్త్రీ మంచి చీరకట్టుకొని, ఎన్ని నగలు మెడలో ధరించినా, చేతులకు గాజులు లేకుంటే అందం పరిపూర్ణం కాదు. గాజులు స్త్రీ సౌభాగ్యాన్ని ప్రతిబింబిస్తాయి.



### పూర్వకాలంలో పురుషులు కూడా..

గాజులు ధరించడం స్త్రీలకే కాదు, పూర్వ కాలంలో పురుషులు కూడా ధరించేవారట. కాలక్రమేణా ఇది స్త్రీలకు మాత్రమే అనే ఆచారంగా మారింది.



### దిష్టి నివారణ, శబ్ద ప్రభావం

పుట్టిన పిల్లలకు దిష్టి తగలకుండా చేతికి నల్లని గాజులు వేస్తారు. ఇది దిష్టి కోసమే కాదు, ఆ గాజుల నుండి వచ్చే సవ్వడులు పసిపిల్లలను పలకరించి, వారిలో బోసినవ్వులను పూయిస్తాయట. ఈ శబ్దాలు పిల్లల మానసిక అభివృద్ధికి కూడా సహాయపడతాయని నమ్ముతారు.

### నడవడికలో మార్పు

గాజులు ఎంత సున్నితంగా ఉంటాయో, గాజులు ధరించిన స్త్రీ అవి పగలకుండా సున్నితంగా నడుస్తుంది. ఈ సున్నితమైన నడక వలన ఆమె నడవడికలో కూడా మార్పు వస్తుందని అంటారు.

### లక్ష్మీ కటాక్షం

చేతి నిండా గాజులు వేసుకొని తిరుగుతుంటే సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ఇంటిలో తిరుగుతుందట. అందుకే గాజులు పగలకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

### సీమంతంలో గాజుల ప్రాముఖ్యత

సీమంతంలో మట్టి గాజులు ఎందుకు తొడుగుతారనే దానికి అద్భుతమైన కారణాలున్నాయి. సున్నితత్వ సూచన తెలియజేస్తుంది. ఐదవ నెలలో స్త్రీ గర్భంలో ఉండే పిండానికి ప్రాణం వస్తుంది. శిశువు ఎంత సున్నితంగా ఉంటుందో, తనను ఎంత జాగ్రత్తగా చూసుకోవాలో, గాజుల రూపంలో (గాజులు సున్నితమైనవే కదా) తెలియజేస్తారట.











ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
12 ఆగస్టు 2025
కరీంనగర్


# వరల్డ్ కప్ 2025కు భారత్ ఆతిథ్యం




భారత మహిళల జట్టుకు తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ గెలిచేందుకు సువర్ణావకాశం లభించింది. మహిళల వన్డే క్రికెట్ వరల్డ్ కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. సొంత గడ్డపై జరగనున్న ఈ టోర్నమెంట్‌లో తొలిసారి ఐసీసీ టైటిల్ సాధించాలని భారత మహిళా క్రికెట్ జట్టు కలలు కంటోంది. ఈ సందర్భంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అభిమానులకు ఒక మెసేజ్ ఇచ్చారు. ఈసారి కప్ కచ్చితంగా కొడతామని దేశప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఆ కలను నిజం చేస్తామని ఆమె చెప్పారు. మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించి 50 రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభోత్సవంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడారు. “సొంత ప్రేక్షకుల ముందు ఆడడం ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. ఈసారి మా జట్టు కప్ గెలవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తుంది. భారత అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆ కలను నిజం చేస్తాం” అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హర్మన్‌ప్రీత్ కౌర్, మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన స్ఫూర్తి అని చెప్పారు. “వరల్డ్ కప్ టోర్నమెంట్‌లు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి సందర్భాల్లో మన దేశం పేరు నిలబెట్టడానికి నేను ప్రయత్నిస్తాను. నేను యువరాజ్ సింగ్‌ను చూసి ఇన్ స్పైర్ అయ్యాను” అని ఆమె అన్నారు. వరల్డ్ కప్‌కు ముందు భారత్, ఆస్ట్రేలియాతో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ వరల్డ్ కప్‌కు ఒక మంచి సన్నాహంగా అభివర్ణించారు. “ఆస్ట్రేలియాతో ఆడటం ఎప్పుడూ ఒక పెద్ద సవాలే. ఈ సిరీస్ మా సన్నాహాలు ఎంతవరకు ఉన్నాయో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

మేము చాలా గట్టిగా ప్రాక్టీస్ చేశాం, మా మంచి ప్రదర్శన దాని ఫలితమే” అని ఆమె పేర్కొన్నారు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇందులో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టోర్నమెంట్ తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న భారత్, శ్రీలంక మధ్య జరగనుంది.

## రిస్క్ తీసుకుని రజనీ సినిమా చూశాను

**ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్**



తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కొత్త సినిమా ‘కూలి’ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. చెన్నైతో సహా పలు నగరాల్లో మొదటి రోజు టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. తమిళనాడులో తెల్లవారుజామున ప్రదర్శనలపై నిషేధం ఉన్నందున చాలా మంది అభిమానులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి సినిమా చూడాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ సినిమాను తెరకెక్కించడంతో అభిమానుల మధ్య భారీ అంచనాలు నెలకొన్నాయి.సూపర్ స్టార్ రజనీకాంత్‌కు అభిమానులు అన్ని వర్గాల నుంచి ఉన్నారు. చాలా మంది బాలీవుడ్ స్టార్లు కూడా రజనీకాంత్‌కు అభిమానులే. ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్ కూడా రజనీకాంత్‌కు వీరాభిమాని కావడం గమనార్హం. కేరళలో పుట్టి పెరిగిన సంజు శాంసన్ ఎల్లప్పుడూ రజనీ సినిమాలు, పాటలు చూడటానికి ఇష్టపడతాడు. రజనీకాంత్ డైలాగ్‌లను ఒక్కటి కూడా వదలకుండా కంఠస్థం చెప్పే అలవాటు కూడా సంజు శాంసన్‌కు ఉంది.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంజు శాంసన్ తన అభిమానం గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు.క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్‌పై తన అభిమానం గురించి సంజు శాంసన్ మాట్లాడాడు. ఒకసారి ఐర్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, మరుసటి రోజు తనకు ఒక ముఖ్యమైన మ్యాచ్ ఉన్నప్పటికీ, రజనీకాంత్ సినిమా విడుదలైనందున ఒంటరిగా సినిమా చూడటానికి వెళ్లినట్లు సంజు శాంసన్ తెలిపాడు. డబ్లిన్‌లో థియేటర్ ఎక్కడుందో వెతికి, టికెట్ కొనుక్కుని సినిమా చూసి వచ్చినట్లు చెప్పాడు. “నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి” అని సంజు శాంసన్ అన్నాడు. “నేను పెద్ద రజనీ అభిమానిని. ఆయన సినిమా విడుదలైన మొదటి రోజే చూసేస్తాను. ఒకసారి మేము ఐర్లాండ్లో క్రికెట్ ఆడటానికి వెళ్లాం. మరుసటి రోజు నాకు క్రికెట్ మ్యాచ్ ఉంది. కానీ ఆ రోజు రజనీ సినిమా విడుదలైంది. నేను సినిమా చూడాలనే ఉద్దేశంతో హోటల్ నుండి బయలుదేరి ఒంటరిగా వెళ్ళిపోయాను. డబ్లిన్లో థియేటర్ ఎక్కడ ఉందో వెతికి, అక్కడ రజనీ సినిమా ఆడుతుందో లేదో తెలుసుకుని, టికెట్ తీసుకుని సినిమా చూసి వచ్చాను. అప్పుడు మీరు అర్థం చేసుకోండి, నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో” అని సంజు శాంసన్ చెప్పాడు. కూలి సినిమాపై అభిమానుల మధ్య అంచనాలు పెరిగిన సమయంలో సంజు శాంసన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ ఫోకస్!

భారత్‌లోని అత్యంత ప్రతిభావంతులైన యువ బ్యాటర్లలో ఒకడైన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆస్ట్రేలియా పర్యటన కోసం ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ఈ 14 ఏళ్ల యువ సంచలనం ఇప్పటికే తన ప్రతిభతో క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించాడు. ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే రాజస్థాన్ రాయల్స్‌తో ప్రత్యేక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. అక్కడి నుంచి నేరుగా నేషనల్ క్రికెట్ అకాడమీ కి వెళ్లిన వైభవ్ సూర్యవంశీ కోసం ఒక ప్రత్యేక శిక్షణ షెడ్యూల్‌ను రూపొందించారు. దీనిలో ముఖ్యంగా టెక్నికల్ డ్రిల్స్, మ్యాచ్ పరిస్థితులపై దృష్టి సారించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ మనీష్ ఓఝా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కేవలం ఆస్ట్రేలియా పర్యటన కోసం కాదని.. భవిష్యత్తు కోసమని చెప్పారు. భారత క్రికెట్ భవిష్యత్ కోసం బీసీసీఐ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణమయని తెలిపారు. “సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అవుతున్నందున వారి స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఆటగాళ్లను సిద్ధం చేయాలి. ఈ శిక్షణ ఆ ప్రక్రియలో భాగమే. మేము ఒక్కొక్కరిని ఎంపిక చేసి, అంతర్జాతీయ క్రికెట్‌కు అవసరమైన అన్ని నైపుణ్యాలలో వారిని నిష్ణాతులను చేస్తాం.” అని మనీష్ ఓఝా వివరించారు.”వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడే బ్యాటింగ్ శైలి టీ20, వన్డే క్రికెట్లలో మంచి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఐపీఎల్, అండర్-19, విజయ్ హజారే టోర్నమెంట్లలో ఈ ప్రతిభను చూశాం. అయితే టెస్ట్ ఫార్మాట్‌లో వైభవ్ ప్రదర్శనలో స్థిరత్వం ఇంకా పెరగాలి” అని మనీష్ ఓఝా అభిప్రాయపడ్డారు. “వైభవ్ బలహీనత ఏంటంటే, తెల్ల బంతి క్రికెట్‌తో పోలిస్తే టెస్ట్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన స్థాయి తగ్గుతుంది. మా లక్ష్యం ఆ స్థిరత్వాన్ని మెరుగుపరచడమే. అతను 10 ఇన్నింగ్స్‌లు ఆడితే, కనీసం 7-8 ఇన్నింగ్స్‌లు ప్రభావవంతంగా ఉండాలి” అని మనీష్ ఓఝా అన్నారు.ఈ శిక్షణలో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌తో పాటు అతని ఫిట్‌నెస్, ఫీల్డింగ్, ఇతర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇంకా టీనేజ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీ ఒక కీలక దశలో ఉన్నాడు. సహజమైన టాలెంట్ ఇప్పటికే వైభవ్ సూర్యవంశీని నిలబెడుతోంది. కానీ పూర్తి స్థాయి అంతర్జాతీయ ఆటగాడికి ఎదగడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. బెంగళూరులోని ఈ శిక్షణ శిబిరం దాదాపు ఒక వారం పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత వైభవ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తాడు.





## ఐపీఎల్ 2026లో ఆడే విషయంపై ధోనీ కామెంట్స్

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమై ఐదేళ్లైనా సరే అతడి క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ అతడిని మైదానంలో చూడాలనేది అభిమానుల కోరిక. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు టైటిల్స్? అందించిన ధోనీ ఇప్పుడు కేవలం ఐపీఎల్?లో రెండు నెలలు మాత్రమే ఆడుతున్నాడు. గత రెండేళ్ల నుంచి ఇదే చివరి సీజన్ అంటూ వార్తలు వచ్చినా వాటిని కాదని బరిలోకి దిగడం చూశాం. ఐపీఎల్ 2026 సీజన్?కు ఇంకా చాలా సమయం ఉంది. అయినా ధోనీ ఏ కార్యక్రమంలో పాల్గొన్న ‘మీరు ఆడాలి’ అని విజ్ఞప్తులు వస్తున్నాయి. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ధోనీకి మళ్లీ క్రికెట్ ఆడాలని కోరారు. దానికి అతడు ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. “నేను ఆడతానో లేదో తెలీదు. దానికి ఇంకా సమయం ఉంది. సరైన నిర్ణయం తీసుకోవడానికి డిసెంబర్ చివరి వరకూ ఎదురుచూస్తా. కాబట్టి నిర్ణయం ఇప్పుడే చెప్పడం సరియైంది కాదు. తప్పకుండా మంచి నిర్ణయ-ఎమే తీసుకుంటా” అని ధోనీ అన్నారు. తర్వాత వెంటనే ధోనీ అభిమాని ఒకరు లేచి మీరు తప్పకుండా ఆడాలి సర్! అనగానే దాని సమాధానంగా ధోనీ, ‘నాకు మోకాలి నొప్పి ఉంది. దాన్ని ఎవరు భరిస్తారు’ అని చెప్పారు. దీంతో కొద్దిసేపు ఆ ప్రాంగణం అంతా నవ్వులతో విరిసింది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి- మే మధ్య జరగనుంది.గత సీజన్‌లో రుతురాజ్‌కు గాయం కావడం వల్ల ఎంఎస్ ధోనీ తాత్కాలికంగా సారథ్యం చేపట్టాడు. ఇప్పుడు 2026 సీజన్ కోసం నూతన నాయకత్వం వైపు సీఎస్కే చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందుకోసం సంజు శాంసన్‌ను తీసుకోవాలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై సంజు మాత్రం ఇంకా అధికారికంగా స్పందించలేదు. రాజస్థాన్ జట్టే తనకు ప్రపంచమని ఇటీవల సంజు శాంసన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

## యశ్ దయాల్ పై నిషేధం విధింపు




ఆర్సీబీ స్టార్ బౌలర్ యశ్ దయాల్‌ను ఇప్పుడు కష్టాలు చుట్టుముట్టాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ట్రోఫీ అందించడంలో కీలక పాత్ర పోషించిన యశ్ దయాల్ తన ఆటతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఇప్పుడు యశ్ దయాల్ కెరీర్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం కనిపిస్తోంది. యశ్ దయాల్‌పై లైంగిక దాడి ఆరోపణలు రావడంతో ఒక కీలక లీగ్ నుంచి అతడిని నిషేధించారు. యశ్ దయాల్ తనపై వచ్చిన లైంగిక ఆరోపణల కారణంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో అతడిని ఒక కీలక లీగ్ నుంచి నిషేధించారు. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అతడిని రాబోయే యూపీ టీ20 లీగ్ నుంచి నిషేధించింది. యశ్ దయాల్‌పై 17 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు రాగా.. యూపీసీఏ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో అతని క్రికెట్ కెరీర్ కు ప్రమాదం ఏర్పడింది.ఈ నిర్ణయం వల్ల యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు యశ్ దయాల్‌ను రూ. 7 లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ, ఈ సీజన్‌లో అతను ఆడలేడు. యశ్ దయాళ్‌పై జైపూర్‌లోని సాంగనేర్ సదర్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు నమోదైంది. ఈ కేసులో రాజస్థాన్ హైకోర్టు నుంచి అతనికి ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఇది మైనర్‌కు సంబంధించిన కేసు కాబట్టి, అతని అరెస్టుపై స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 22న జరగనుంది. కోర్టు నుండి ఉపశమనం లభించకపోవడంతో యశ్ అరెస్టుకు అవకాశాలు పెరిగాయి. వాస్తవానికి యశ్ దయాల్‌పై లైంగిక వేధింపులు రావడం ఇది రెండోసారి.గతంలో ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించాడని ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అలహాబాద్ హైకోర్టు యశ్ దయాల్ అరెస్టుపై స్టే విధించింది. కానీ ఇప్పుడు జైపూర్‌లో నమోదైన కొత్త కేసు యశ్ దయాల్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. ఇదిలా ఉండగా.. యశ్ దయాల్ ఇటీవల ఐపీఎల్ 2025ల ఆర్సీబీ తరపున మంచి ప్రదర్శన చేసి 15 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే యశ్ దయాల్‌పై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణల కారణంగా అతని భవిష్యత్తు ప్రస్తుతం అనిశ్చితిలో ఉంది.

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..








## సినిమా వేరు.. వ్యక్తిగత జీవితం వేరు

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చింది.




# సినీ ప్రేక్షకులకు ఇక పండగే

## సందడి చేయనున్న కూలీ, వార్-2

సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. మరో మూడు రోజుల్లో రెండు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇందులో ఒకటి సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న కూలీ సినిమా కాగా.. మరోకటి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న వార్ 2. ఈ రెండు సినిమాలు ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. విడుదలకు ఇంకా మూడు రోజులే ఉండడంతో భారీ ఎత్తున్న ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఒకవైపు కూలీ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించనుండటం.. నాగర్జున, ఆమీర్ ఖాన్, ఉపేంద్ర, వంటి అగ్ర తారలు నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే వార్ 2 సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించటం.. ఎన్టీఆర్ కూడా ఈ ఫ్రాంచైజీలో భాగం కావడంతో అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వీకెండ్ ఈ రెండు చిత్రాలే కాకుండా ఓటీటీలో కూడా పలు సినిమాలు సందడి చేయబోతున్నాయి.




# సుధీర్ బాబు, నిఖిల్‌కు పరీక్ష పెట్టనున్న జటాధర, స్వయంభు

ఒక్కోసారి కథ కాదు టైటిల్ లోనే పవర్ కనిపిస్తుంది. ఆడియన్స్‌ను ముందు థియేటర్ కి రప్పించేవి –టైటిల్సే. అలాంటి ఓ మంచి టైటిలే జటాధర... ఒక పవిత్రమైన శబ్దం. శివుడి రూపం. శాంతంగా కనిపించినా శత్రువుల మీద శివతాండవం చేస్తాడు. ఇప్పుడు అదే ఫార్ములాతో సుధీర్ బాబు మళ్లీ వచ్చాడు! మాస్ హిట్ కోసం ఎదురు చూస్తున్న సుధీర్ బాబుకు ఈ సినిమా మంచి హిట్ అవుతుందని ఫీలవుతున్నారు ఆయన ఫ్యాన్స్. తెలుగు, హిందీ రెండు భాషల్లో రానున్న ఈ సినిమాలో సోనాక్షి సిన్హా హీరోయిన్. భాగీతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సుధీర్ బాబు ఈసారి ఎపిక్ వార్ జటాధర తో ఎలాంటి హైప్ క్రియేట్ చేసుకుంటాడో చూడాలి...ఈసారి హిట్ కొడితే తెలుగులో ఆయన కెరీర్‌లో టర్నింగ్ పాయింటే అవ్వాలని, ఫెయిల్యూర్స్ ని ఎరేజ్ చేసే ఎపిక్ వార్ జటాధర కావాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇక నిఖిల్ కార్తికేయ 2 వంటి భక్తి , మిస్టరీ, యాక్షన్ థ్రిల్లర్ తో పాన్ ఇండియా విజయం అందుకున్నాడు. ఇప్పుడు అదే షేడ్స్ తో 'స్వయంభు' వస్తోంది. స్వయంభు లో మహాభారతం టచ్, హీరో లుక్‌లో వారియర్ వైబ్రేషన్, విజువల్స్‌లో ఓ ఎపిక్ వార్ ఫీల్ కనిపిస్తోంది. మోషన్ పోస్టర్ , ఓపెనింగ్ గ్లింప్స్ గ్రాండియర్ లుక్ లో కనిపిస్తున్నాయి. ఫుల్ క్లాస్ ఎండ్ మాస్ అప్పీల్ తో ఈ సినిమా రాబోతున్నట్టు కనిపిస్తోంది. డైరెక్టర్ భరత్ క్రిష్ణమాచారి విజువల్ స్కేల్ కు ప్రాధాన్యం ఇస్తున్నాడు. బాహుబలి, ట్రిపుల్ లాంటి విజువల్ వండర్స్ కి రూపం ఇచ్చిన సెంథిల్ కుమార్ స్వయంభుకి సినిమాటోగ్రాఫర్ గా చేస్తున్నాడు. నిఖిల్ సరసన సంయుక్త మీనన్ నటిస్తోంది. దాంతో స్వయంభు మీద భారీ ఆశలే పెట్టుకున్నాడు నిఖిల్. ఇద్దరి యంగ్ హీరోలకు ఇప్పుడు హిట్ అనేది చాలా కీలకం.








## బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు

లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ఫ్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్ధ్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హాస్య బ్రహ్మ మ-రోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ప్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.



## మాస్ జాతర టీజర్ విడుదల

కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# భూ నిర్వాసితులకు అన్యాయం చేయొద్దు

- **నారాయణపేట మండలం పేరపల్ల గ్రామం నుంచి భూనిర్వాసితుల పాదయాత్ర ప్రారంభం.**




**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 11 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు అన్యాయం చేయొద్దని భూ నిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి టిఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి వేపూర్ రాములు న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రారంభించి మాట్లాడారు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం అంది ఇవ్వాలని కోరుతూ గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం భూనిర్వసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం న్యాయం కాదని అన్నారు నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతానికి నీళ్లు రావడం ఎంతో సంతోషదాయకమని అదే సందర్భంలో ఇంత ముఖ్యమైన ప్రాజెక్టుకు త్యాగం చేస్తున్న భూనిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం ఏంటని అన్నారు. భూ నిర్వాసితులకు న్యాయం అందేదాకా ఈ పోరాటం ,ఉద్యమం కొనసాగుతుందని పునరుద్ఘాటించారు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. భూ నిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షులు వచ్చేందర్ టిఆర్ఎస్ మండల కార్యదర్శి ఏపూరి రాములు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ప్రసంగించారు.బలవంతపు సేకరణ వెంటనే ఆపాలని భూ నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే పనులు ప్రారంభించాలని కోరారు భూ నిర్వాసితుల సమస్యపై పలుమార్లు ఎమ్మెల్యేలు మంత్రులను కలవడం జరిగిందన్నారు.అయినప్పటికీ భూనిర్వాసితులకు న్యాయం చేసేందుకు ముందు రావడంలో ఆలస్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతకు ముందు గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం కు పూలదండ వేసి ఎద్దుల గుంటకలాతో గడియలతో నాన్ పేట మండల తాసిల్దార్ కార్యాలయం కు పాదయాత్రగా బయలుదేరి వచ్చారు భూ నిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మరాజు భూ నిర్వాసితుల సంఘం నేతలు ఆంజనేయులు అంజి భీమప్ప హనుమంతు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అధ్యక్షులు మురారి పవన్ తదితరులతోపాటు 60 మంది భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 11 :** పేట జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితు ల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ఐఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

# మరికల్ వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలి

- **పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి**




**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 11 :** మరికల్ మండలం వ్యాపారపరంగా అభివృద్ధి చెందాలని ఎస్.సూర్య మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బెల్లం టి, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. దిన దినాన అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువత మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్, సాయికిరణ్ ఆధ్వర్యంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డికి శాలువలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల బేలగొంది వీరన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, రామన్ గౌడ్, రామకృష్ణారెడ్డి, వి.నాగరాజు, కాటికొండ ఆంజనేయులు, చెన్నయ్య, గోవర్ధన్, రామకృష్ణ, హచ్చు శ్రీనివాసులు, చెన్నయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలనకై పోరాడుదాం




- **పీ వై ఎల్ ఆధ్వర్యంలో పేటలో 80 బైకులతో భారీ ర్యాలీ**

**నేటి సాక్షి, నారాయణపేట ఆగస్టు 11:** పేట జిల్లా కేంద్రంలో ప్రగతి శీల యువజన సంఘం పీవై ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి మత్తు మద్యపానం గ్రామాల్లో మద్యపానం నిషేధించాల నుండి యువత భవిష్యత్తును కాపాడుకుందాం నారాయణపేట అంబేద్కర్ చౌరస్తా నుండి చౌక్ బజార్ పాత బస్టాండ్ నర్సిరెడ్డి చౌరస్తారావరకు పెద్ద ఎత్తున దాదాపుగా 80 బైకులు ర్యాలీలో జరిగింది బైక్ ర్యాలీ నిర్వహించి. అధ్యక్ష వర్గంగా. రాము జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన ముఖ్య ముఖ్య అతిథులు గా, ప్రగతిశీల యువజన సంఘం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి. రామకృష్ణ . ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాప్ లు మాట్లాడుతూ యువతా డ్రగ్స్, గంజాయి మత్తు ఉచ్చులో వేళ్ళ బోకు నీ భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలి యువతా మేలుకో డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మనకు వద్దు దూరంగా ఉ ందు ఆరోగ్యానికి దగ్గరగా ఉందాం అని వారు యువతకు పిలుపు ఇస్తూ అలాగే యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాలు డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని వారు అన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరులై పారుతున్నాయి. డ్రగ్స్, గంజాయిలు, మద్యం మత్తులో పడి యువత అత్యాచారాలకు, దొంగతనాలకు ఒడిగడుతున్నారు అని వారు మాట్లాడుతూయువత భవిష్యత్తును కాపాడాలి, యువత డ్రగ్స్ ,గంజాయిలు, మద్యం మత్తు పదార్థాలకు బానిస అవుతున్న కాపాడాలని యువతను చైతన్యం నింపుతూ డ్రగ్స్, గంజాయి , మద్యం,గుట్కాల వంటి మత్తు పదార్థాల నుండి యువత భవిష్యత్తు గురించి ఆలోచించాలి. డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మనకు వద్దు మన ఆరోగ్యాన్ని కాపాడాలని యువతకు పిలుపు ఇస్తూ నూరేళ్ళ జీవితాన్ని డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మత్తులో ముందుకు మీ కుటుంబాన్ని రోడ్డున పడవేయకు డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు తీసుకుంటే నువ్వే కాదు నీ కుటుంబం కూడా ప్రమాదంలో పడుతుంది డ్రగ్స్, గంజాయి నిర్మూలన మనందరి బాధ్యత, మాదక ద్రవ్య నిర్మూలన మనందరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో పీవై ఎల్ జిల్లా నాయకులు మధు మహేష్.బాలకృష్ణ . తిరుమలేష్. శివ. ఎల్లప్ప. గణేష్. . బోయ రవి. బాలకృష్ణ. సలీం. కృష్ణ గణేష్. రాము శ్రీకాంత్.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి నరసింహ. పిడిఎసుయూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్.పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ. హాజీ . నారాయణ. అరుణోదయ జిల్లా అధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ సిస్టమ్



**నేటి సాక్షి - కథలాపూర్ (రాధారపు నర్సయ్య) :** కథలాపూర్ మండలంలోని అంబారీపేట ప్రాథమిక పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కోసం అవసరమైన పోర్టబుల్ మైక్ సిస్టమ్‌ను గ్రామ మాజీ సర్పంచ్ బాలె సుధాకర్ కుమారుడు, సాఫ్ట్వేర్ ఉద్యోగి బాలె ప్రవీణ్ తన సొంత ఖర్చుతో అందజేశారు. పాఠశాలకు మైక్ సిస్టమ్ అవసరమని తెలిసిన వెంటనే " మేము ఇస్తాం" అంటూ ముందుకు వచ్చిన ప్రవీణ్ సోమవారం పాఠశాలకు సౌండ్ సిస్టమ్‌ను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి దాతలు ఇలాగే ముందుకు రావడం పట్ల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా సహకారం కొనసాగించాలని కోరారు


# కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి నిశ్చితార్థం

## హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డాక్టర్ అనురాధ



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి - స్వాతి ల నిశ్చితార్థం వేడుకలు కరీంనగర్ లోని ఎమ్ ఫంక్షన్ హాల్ జరుగగా ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ - ఆనురాధ దంపతులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, చిట్యూరి అనంతరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి, ఏలిటీ సతీష్ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు బుర్ర అంజయ్య గౌడ్, విభూతి వీరకుమార్, బుర్ర కోటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వంగపహాడ్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన




**నేటి సాక్షి హనుమకొండ జిల్లా ఆగస్టు 11 న్యూస్ :** ఈరోజు పి ఎ సి ఎస్ వంగపహాడ్ ప్రాథమిక సహకార సంఘం లో హన్మకొండ డి సి ఓ జిల్లా సహకార శాఖ అధికారి బి సంజీవరెడ్డి ఆదేశానుసారం సంఘ నోడల్ అధికారి సూచన మేరకు పిఎసిఎస్ ఛైర్మెన్ మేరుగు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎఫ్ పి ఓ( రైతు ఉత్పత్తిదారుల సంఘం ) గురించి రైతులకు వివరించడం జరిగింది. అధ్యక్షుల వారి సమక్షంలో వంగపహాడ్ గ్రామ రైతులు ఎఫ్ పి ఓ సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగపహాడ్ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది సీఈవో పరమేష్ ములకలపల్లి మహేష్ గండు రమేష్ సిలివేరు స్వామి రాజయ్య లు పాల్గొన్నారు

# శుభకార్యానికి హాజరైన మందడి సరోజ్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం డోకూర్ లో సోమవారం జరిగిన శుభకార్యానికి దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో ప్రతాప్ రెడ్డి మనమరాలి మొదటి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని మందడి సరోజ్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మందడి సరోజ్ రెడ్డి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- దేవరకద్రలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆల్బెండంజోల్ టాబ్లెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. బాల బాలికల్లో నులి పురుగుల సమస్య నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు విడతల్లో నులి పురుగు నివారణ మాత్రలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, పాఠశాలల్లోని పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలను అందించ నున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త మహిళలు

## దొంగలను అప్పగించిన ప్రజలు



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహా ల పేట (భూక్యా రవి నాయక్ )ఆగస్టు 11:**తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన ముత్యం ప్రేమలీల పుస్తెలతాడు చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరు ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగలు చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరు దొంగలు బైక్ పైన వెళ్తుండగా వెంబడించి గ్రామస్తులు బైకు రోడ్డు మీద పడేసి పొలాల్లో ఉరుకుతుండగా పట్టుకున్న గ్రామస్తులు సూర్యాపేట జిల్లా పోలుమల్లు వరకు దొంగలను వెంబడించి పట్టుకొని తొర్రూరు పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు తస్మాత్ జాగ్రత్త ప్రజలు ఎవరికైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇస్తే వారికి చట్టపరమైన చర్య తీసుకుంటారు

# మరకత శివుడి సేవలో సైబరాబాద్ ఏసీపీ రవీందర్ రెడ్డి



**నేటి సాక్షి రిపోర్టర్ శంకర్‌పల్లి: ఆగస్టు 11:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాసం మూడవ సోమవారం సైబరాబాద్ ఏసిపి రవీందర్ రెడ్డి దంపతులు పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు పురం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు, అర్చకులు వీరేశం, ప్రమోద్ పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నేటి సాక్షి రిపోర్టర్ శంకరపల్లి న్యూస్ :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఆరవ వార్డు చిన్న శంకర్‌పల్లిలో వెలసిన పురాతన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం మూడవ సోమవారం సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అమ్మవారికి ఒడి బియ్యం పోశారు. భజన మండలి సభ్యులచే భజన కార్యక్రమం జరిగింది. శంకరదాసమయ్య మేరు సేవా సమితి ప్రెసిడెంట్ శీలంకోటి రవికుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# 6వ వార్డులో ఘనంగా బోనాల వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాలు కార్యక్రమాన్ని స్థానిక మాజీ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పక్షవాతం బాధితురాలికి షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆర్థిక సాయం




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 11 :**సిర్పూర్ టి మండల కేంద్రంలోని డౌనల్ ఏరియాలో నివసించే లేట్ కలాం భార్యకు ఎడమ చేయి, ఎడమ కాలికి పక్షవాతం (స్ట్రోక్) రావడంతో ఆమెకు చికిత్స నిమిత్తం షైన్ వెల్ఫేర్ సొసైటీ సిర్పూర్ టి సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, మా సంస్థ కులమత భేదం లేకుండా మానవత్వం కోసం పనిచేస్తుంది. ఎవరికైనా కష్టం వచ్చినపుడు, వారు అర్హులై ఉంటే తప్పకుండా సహాయం అందిస్తాం" అని తెలిపారు. ఈ సొసైటీ సభ్యులు. ముహమ్మద్ రఫీ రిజ్వానుల్లా ఖాన్ కరణ్ కుమార్ మోయిస్ హుస్సేన్ ఇలియాజ్ అహ్మద్. అమీర్ ఖాన్. పర్వేజు రహిమాన్. వైస్. హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు,

# సామూహిక సీమంతం



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం -3 లో సోమవారం సామూహిక సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ ఈ వేడుకను ప్రారంభించారు. మొదట గర్భిణీ స్త్రీలకు సంప్రదాయ పద్ధతిలో సీమంతం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్ గడప అనిత మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తగిన ఆహారం, విశ్రాంతి తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు సునీత, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు వరం


## ఎమ్మెల్సీ దండే విఠల్

**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 11** :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్. టి మండల కేంద్రంలో. పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. నేడు సిర్పూర్ మండలం లోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కు భూమిపూజ చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్సీ దండే విఠల్. వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదల సొంతంటి కల సాకారం ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యం అని.ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తాం అని దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.



# రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**నేటిసాక్షి, రాయికల్ :** 5 జూన్202 5లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్ తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణలో రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులను స్వీకరిస్తూ విలేకరులతో మాట్లాడారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14-ఆగస్టు -1966 నుండి 14-ఆగస్టు-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని చెప్పారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలి. రాయికల్ మండలంలో కొత్తగా 470మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని. వీరిలో అర్హులైన రైతులందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే, ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని ముక్తీశ్వర్ సూచించారు.



# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం



**నేటిసాక్షి, రాయికల్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలం ఒడ్డే లింగాపూర్ గ్రామంలో సోమవారం 1, 2, 3. అంగన్ వాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల వ్యాపించే వ్యాధుల నివారణలో పరిశుభ్రత కీలకమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఏఎన్ఎం దేవలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పాలకుర్తి గంగజల, నన్నపు రాజు రమాదేవి, ఆశా కార్యకర్తలు భూక్య జమున, వంగ లక్ష్మీనర్సు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
12 ఆగస్టు 2025


# జ్ఞాన సమాజం కోసం పాటు పడే స్వేరో సైన్యం

**స్వేరో కోర్ స్టేట్ చీఫ్ బాబు నాయక్.**



**నేటి సాక్షి వికారాబాద్/పరిగి:** రాష్ట్రవ్యాప్తంగా సుశిక్షితులైన వారియర్స్ స్వేరో కోర్ సైనికులను తయారు చేస్తామని రాష్ట్ర స్వేరో కోర్ చీఫ్ కమాండర్ బాబు నాయక్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో స్వేరో నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వేరో కోర్ చీఫ్ బాబు నాయక్ హాజరై రాష్ట్రంలో స్వేరో సైన్యాన్ని తయారు చేయుటకు స్వేరో కోర్ నిర్మాణం కోసం 33 జిల్లాలు పర్యటించి సమసమాజం కోసం పాటుపడే స్వేరో వారియర్స్ ని తయారు చేసే క్రమంలో వికారాబాద్ జిల్లాకు రావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్,శ్రీనివాస్,గౌరవ జిల్లా అధ్యక్షులు మీ రాజేష్ స్వేరో, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాజు, ముకుంద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కమిటీ సభ్యులు సుధాకర్, సాలెటి వెంకర్, శ్రావణ్ సీనియర్ నాయకులు మంచన్ పల్లి శ్రీనివాస్, సింగం, నర్సిములు, శ్రీనివాస్, నర్సింలు. టీ.యాదయ్య వెంకటేష్ బి. శ్రీనివాస్ జె బీ వై ఏం , నర్సింలు.శేఖర్, ప్రసాద్, నవీన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి



**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నేటి సాక్షి వికారాబాద్:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్యలు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి, విద్యాశాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయ ముతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల వైద్యాధికారి సతీష్ కుమార్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ఎంపిఓ సుష్మ విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణి చేశారు. వైద్యాధికారి సతీష్కుమార్ మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ని 1-నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆల్బెండాజోలు మాత్రలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ సాగర్ రావు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, సామల్ల గంగాధర్, శివానందం, పారిపెల్లి గంగాధర్, సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# జనరల్ స్టోర్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో సోమవారం కౌకుంట్ల నాగయ్యకు చెందిన కిరాణం అండ్ జనరల్ స్టోర్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి జనరల్ స్టోర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్‌తో ఉప్పల్ మార్గం అధ్వాన్నంగా మారింది

- **ఉప్పల్‌లో వరంగల్ రహదారి నిర్మాణం, మరామ్మతుబాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించండి**
- **మంత్రి వెంకట్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 11 :** ఉప్పల్-నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగంగా సాగడం లేదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పనులు చేపట్టి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడి పనులు అక్కడనే ఉన్నాయన్నారు. ఈ పనుల కారణంగా ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారయి నిత్యం రాకపోకలకే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు.వరంగల్ జాతీయ రహదారి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది నివాసితులు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ఈ మార్గం గుండానే రాకపోకలను రాగిస్తున్నట్టుగా చెప్పారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. సోమవారం పరమేశ్వర్‌రెడ్డి ,వజ్రేష్ యాదవ్ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డు నుంచి నల్లచెరువు వరకు రహదారి నిర్మాణం లేదా మరామ్మతు పనులను జీహెచ్ఎంసీ చేసేలా ఆర్ అండ్ బీ నుంచి ఎన్‌ఓసీ ఇప్పించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఫోన్ చేసినట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. కారిడార్ విషయాన్ని పక్కన పెట్టి వెంటనే రోడ్డు నిర్మాణం, కావాల్సిన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారని పరమేశ్వర్‌రెడ్డి అన్నారు.

# నేడు జడ్చర్ల లో దివంగత మాజీ ఎమ్మెల్యే వర్ధంతి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 30 వ వర్ధంతి వేడుకలను ఈ నెల 12న నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తెలిపారు. ఆరోజు ఉదయం జడ్చర్ల లోని ఎర్ర సత్యం పాఠశాల వద్ద ఉదయం 8:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కోరారు.

# ప్రారంభమైన హజరత్ మొహమ్మద్ గౌస్ బాబా ఉర్సు వేడుకలు

**ఘనంగా గుసలే షరీఫ్**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో కొలువుదీరిన హజరత్ మొహమ్మద్ గౌస్ బాబా దర్గా 5వ ఉర్సు వేడుకలు ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది గౌస్ బాబా దర్గా ఉరుసు వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉర్సు నిర్వహకులు వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉర్సు వేడుకలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు.ఈ వేడుకలను సజ్జాదే నశిన్ మొహమ్మద్ మగ్దూం బాబా ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉర్సు మొదటి గుసూలే షరీఫ్ కార్యక్రమాన్ని సాంప్రదా రీతిలో నిర్వహించారు.అలాగే గందోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా దర్గా వద్ద పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే 12న ఉదయం 6 గంటలకు అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాబా తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 11:** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో సోమవారం ఉదయం 7:30 ప్రాంతంలో 45 సంవత్సరాల వయసు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ ముందు గల ఖాళీ స్థలములో చనిపోయి ఉండి అతని శరీరం పై బూడిద రంగు ఆఫ్ షర్టు పెద్ద గళ్ళు కల బూడిద రంగు లుంగీ ధరించి ఉన్నాడని మిర్యాలగూడ మండల గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే స్థానికుల సమాచారము మేరకు, అట్టి గుర్తుతెలియని మగ మనిషి గత వారం రోజుల నుండి గూడూరు గ్రామ పరిసరాలలో బిక్షాటన చేస్తూ ఉండే వాడని తెలిసినదని, అట్టి మగ వ్యక్తి ఇప్పటివరకు ఎవరు గుర్తించనందున, శవాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరచనైనదని గూడూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి ఫిర్యాదు పైన కేసు నమోదు చేసు కొని అన్ని రకాల ప్రచార మాధ్యమాలలో సమాచారం తెలిపామని అన్నారు. సమాచారం తెలిసినవారు 8712670189, 8712670151నెంబర్ల కు ఫోన్ చేయాలని అన్నారు.

# అడ్డగూడూర్ మండల కేంద్రం లో ఘనంగా బోనాలు



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 11 :** స్థానిక అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి మైసమ్మ, పాపమ్మ, అమ్మవార్లకు బోనం, మొక్కులు చెల్లించుకున్నారు.అడ్డగూడూర్ మండల కేంద్రం లో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవార్లకు నైవేద్యం చెల్లించి మొక్కుకున్నారు. మండలం లో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని, పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా చూడాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు. బోనాల సందర్భంగా డప్పుచప్పుళు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# జూరాలకు పెద్ద ఎత్తున వరద నీరు

**15 గేట్లు ఎత్తి నీటి విడుదల**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు సోమవారం పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో పెద్ద ఎత్తున నీరు జూరాల ప్రాజెక్టులోకి మీరు వచ్చి చేరుతుంది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రాజెక్టు 15 గేట్లను ఎత్తి నీటిని అధికారులు దిగువ విడుదల చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జూలై నుండి కోయిల్ సాగర్ కు కృష్ణా జలాల సరఫరా కొనసాగుతుంది.

# పదోన్నతి పొందిన సహ ఆచార్యులకు సన్మానం



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 11 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్/ సహ ఆచార్యులుగా పదోన్నతి పొందిన వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ (జంతుశాస్త్రం) మరియు డా.ఎన్ రాజశ్రీ (అర్థశాస్త్రం) లను ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన అధ్యాపక సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ పదమూడేళ్ళ పాటూ అంకితభావంతో చేసిన సేవకి గుర్తింపుగా దీనిని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది సంఘం కార్యదర్శి జె.విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, ఎం స్రవంతి, పి.విజయలక్ష్మి, ఎల్ అనూష, కె.అరుణ, పి.సూర్య, దామోదర్, పుష్ప, షకీలా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాభినందనలు తెలిపారు.

# పాలమూరు ప్రగతిలో మీ సహకారం మరువలేనిది

**కేంద్ర విద్య శాఖ మంత్రిని కలిసి కృతజ్ఞతలు చెప్పిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణమ్మ**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** మహబూబ్ నగర్(పాలమూరు) జిల్లాలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేసిన సందర్భంగా సోమవారం కేంద్ర విద్యాశాఖ & నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక శాఖ మంత్రి(మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రేన్యూర్ షిప్) జయంత్ చౌదరిని పార్లమెంట్ లో మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణమ్మ కలిశారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరిని సన్మానించి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తమ ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని అడిగిన వెంటనే మహబూబ్ నగర్ కు నవోదయ పాఠశాల మంజూరు చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ అరుణమ్మ కృతజ్ఞతలు తెలిపారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.నవోదయ పాఠశాల ఏర్పాటుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రదాని మోడీ గారికి పాలమూరు ప్రజలందరి తరపున ఎంపీడీకే అరుణమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

- **1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ పట్టణ పరిధి లోని కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల లో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు నుండి 19 సం " వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈ రోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు.నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని,ఈ సమస్యల నివారణ కు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.కలెక్టర్ గారి చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యము నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ ఉత్సాహం కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు



- **తమిళనాడు లోని నైవేలి లో తీజ్ ఉత్సాహం కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు**

**నేటి సాక్షి తమిళనాడు నైవేలి ఆగస్టు 11 న్యూస్ :** బంజారా టీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో తమిళనాడు నైవేలి లో బంజారా 30 కుటుంబాల తో ఒకే చోట తీజ్ పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం తొమిది రోజులు మేరమయాడి సేవాలాల్ మహారాజు కు పూజ చేసి సాంప్రదాయ పద్ధతిగా ప్రతిరోజు బుట్టలో నీళ్లు పోసి కార్యక్రమము బంజారా పెండ్లి గాని అమ్మాయిల చే ఉదయం మధ్యాహ్నం సాయంత్రం నీళ్లు పోసి పూజ చేసి ప్రతిరోజు సాయంత్రం ఆటపాటలతో సాంప్రదాయ పద్ధతిగా అన్నదాన కార్యక్రమం తీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమములు ఇస్తున్న బంజారా నైవేలి బిడ్డలు వేరే వేరే ప్రదేశాల నుండి వచ్చిన ఉద్యోగం కోసం ఒకే చోట తీజ్ పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం ఇందులో ముఖ్యులు కేతావత్ సందీప్ కుమార్ మాధవి ,నిహా శ్రీ , దీవిన్, సునీత శ్రీనివాస్ నాయక్, సౌజన్య గోవిందు నాయక్, శ్రీలక్ష్మి హరి కిరణ్, జీవిత ఉపేందర్, స్వాతి లచ్చిరాం, రమాదేవి సంతోష్, విజయలక్ష్మి నాగరాజు, సాహితీ నితిన్, ఇందు కృపాకర్, గౌతమి రాజ్ కుమార్, సుజాత శ్రీనివాస్, స్వప్న నరేష్, ఝాన్సీ శ్రీరాములు, ప్రియాంక లక్పతి, సునీత సునీల్, రాహుల్ మరియు తదితరులు టీజ్ ఉత్సాహ కమిటీలో ఉత్సాహంగా పాల్గొని తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో సహకరిస్తున్న బంజారా ముద్దుబిడ్డలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా టీజ్ ఉత్సవ కమిటీ

# తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రైతులు

- **జిన్నారం జంగంపేట రైతుల ఆవేదన.**
- **సంఘీభావం తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్.**



**నేటి సాక్షి జిన్నారం:** జిన్నారం మండలంలోని జిన్నారం, జంగంపేట గ్రామ రైతులు తమ భూములపై న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ జిన్నారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.జంగంపేట, జిన్నారం గ్రామాల్లోని అసైన్ భూములను జిహెచ్ఎంసి, టీజీఐఐసీకి అప్పగించిన తర్వాత, సంబంధిత అధికారులు రైతులకు కేవలం 600 గజాల సర్టిఫికెట్ ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకుండా, భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు.ఈ అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని కోరారు.రైతులు తమ సమస్యలను వివరించి తహసిల్దార్కి వినతి పత్రం అందజేశారు. దీనిపై తహసిల్దార్ జిహెచ్ఎంసికి సంబంధించిన భూమి సమస్యను 15 రోజుల లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, రైతుల పక్షాన మాట్లాడుతూ.. ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, కదీర్, కృష్ణ గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భ్రమేందర్ గౌడ్, రైతులు మల్లేష్, వెంకటేష్, విఠల్,యాదయ్య, నర్సిములు, శ్రీనివాస్, రాంచంధర్,దుర్గయ్య, మహేష్, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య, పోచయ్య, శ్రీనివాస్, దుర్గయ్యా, రమేష్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ

**నేటి సాక్షి రిపోర్టర్.చిలుకూరు.**సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చిలుకూరు మండలానికి చెందిన 49మంది లబ్దిదారులకు 16,60000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు ఈ రోజు క్యాంపు ఆఫీస్ లో అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ ప్రాధాన కార్యదర్శి హనుమంతరావు, వట్టికూటి నాగయ్య. సొందు మియా, నర్సింహారావు పొందూరి రమేష్, కొండ నరేష్, మంగయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# 14న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**నేటి సాక్షి, నారాయణపేట,అగష్టు 11 :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14 న స్థానిక శ్రీ సత్యనారాయణ కమాన్ దగ్గర ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్.ఈ.) టి. వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం సీజీఆర్ఎఫ్ ( కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ ఫోరం -1 సి.జీ.ఎం. మెంబర్ ఫైనాన్స్ శ్రీ. రామాంజ నాయక్ మరియు , ఇండిపెండెంట్ మెంబర్ ఎన్.కె.కె. శ్రీ. వెంకట హైదరాబాద్ వారి నేతృత్వంలో నిర్వహిస్తారని స్థానిక ఎస్.ఈ. పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో తరచూ ఏర్పడే అంతరాయాల తోపాటు , సరఫరా లో ఏర్పడే హెచ్చు తగ్గులను ఈ వినియోగ దారుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఈ. తెలిపారు. నూతన విద్యుత్ మీటర్ల సమస్యలు , కొత్త సర్వీసులు ఇచ్చుటలో జాప్యం, యాజమాన్యం పేరు బదిలి సర్వీసులో మార్పు , విద్యుత్ సరఫరా పునరుద్ధరణ లో జాప్యం తదితర అంశాలపై ఈ వినియోగదారుల పరిష్కార వేదిక లో నారాయణపేట జిల్లా విద్యుత్ వినియోగ దారులు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ల మార్పిడి , విద్యుత్ పరమైన ఏ సమస్య ఉన్న ఈ వేదిక లో వినియోగదారులు ఫిర్యాదు చేయాలంటే తమ ఆధార్ కార్డు కరెంట్ బిల్లు రసీదు ప్రతి వినియోగ దారుడు తమ వెంట తీసుకుని రాగలరని ఎస్.ఈ. వెంకటరమణ కోరారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లా మక్తల్, కోస్గి, నారాయణపేట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి అంటారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని వెంకటయ్య పల్లి, గదేగూడెం గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలను నిర్వహించారు. ఈ సమావే శాలకు దేవరకద్ర మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గద్దె గూడెం మరియు వెంకటాయ పల్లి గ్రామాలలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ఆయా గ్రామాల ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రభుత్వ విప్ సమీక్ష



- పాల్గొన్న నీటిపారుదల శాఖ అధికారులు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, పలు ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కథలాపూర్ మండలంలోని కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కలికోట నుండి కుడి ఎడమ కాల్వల నిర్మాణ పనులు, మల్కాపేట రిజర్వాయర్ ఎడమ కాలువ కోసం భూ సేకరణ, వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి ప్రోజెక్టు పనులు, కోనరావుపేట మండల పరిధిలోని లచ్చాపేట తండా రిజర్వాయర్ కాలువ పనులు, చందుర్తి మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి కొచ్చేరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులోకి నీటితో నింపే ఏర్పాట్లు తదితరాంశాలపై చర్చించారు.

### ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని..

రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించడంతోపాటు, వ్యవసాయ ఉత్పాదకత పెరగడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారుల నుండి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాల్సిందే

- పగులగొడతామన్నవి.. ప్రగల్భాలేనా!
- దోపిడీకి బ్రేక్ పడాల్సిందే..
- ఉత్తరకుమారుని వలే చరిత్రలో మిగిలిపోకండి
- కార్పొరేట్లకు ఊడిగం మాని ప్రజల పక్షాన నిలవండి
- విద్యుత్ భారం నుంచి విముక్తి కలిగించండి
- చంద్రబాబు, లోకేష్‌కు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ సూటి ప్రశ్న




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి:** పేదలు, రైతుల రక్తాన్ని పీల్చేస్తున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాల్సిందే! అధికారంలోకి వచ్చాక మాట మార్చేసి, కార్పొరేట్ దోపిడీకి తల ఒంచేస్తున్న చంద్రబాబు, లోకేష్‌లకు సూటి సవాల్ విసిరారు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ. 'పగులగొడతామని' గత ఎన్నికల్లో గగ్గోలు పెట్టిన మీ మాటలు ప్రగల్భాలు కావని నిరూపించుకోండి.. లేకపోతే ఉత్తరకుమారుని వలె చరిత్రలో చెత్తబుట్టలోకి వెళ్లిపోతారు! కార్పొరేట్లకు ఊడిగం చేయడం మాని, ప్రజల పక్షాన నిలబడి విద్యుత్ భారం నుంచి విముక్తి కలిగించండి అంటూ ఆయన మండిపడ్డారు. తిరుపతి బైరాగిపట్టెడలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు వామపక్ష నేతలు చేపట్టిన భారీ ముట్టడి కార్యక్రమంలో ఈ సంచలన వ్యాఖ్యలు వినిపించాయి. వామపక్ష నినాదాలతో తిరునగరి దద్దరిల్లిపోయింది.. ప్రజల ఆక్రోశం ఆకాశాన్ని తాకింది! గత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందం వెనుక భారీ లంచాలు, దోపిడీలు ఉన్నాయని కె.నారాయణ ఆరోపించారు. న్యూయార్క్ నుంచి లంచాలు ముట్టినట్టు స్పష్టమైన ఆధారాలున్నాయని, అందుకే 20 ఏళ్ల పాటు రూ.2 లక్షల కోట్ల భారాన్ని ప్రజల మెడపై మోపేసేలా అదానీతో పాటు మరో ముగ్గురు కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన ఫైర్ అయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ, కార్పొరేట్లకు మేలు చేసేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఈ నిర్ణయాలు రైతులు, పేదలకు ఉరితాళ్లుగా మారాయని, లక్షల కోట్ల భారాన్ని మోయలేక ప్రజలు అదోగతి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగర్తాలా, త్రిపుర, అస్సాం, పంజాబ్, ఒడిశా రాష్ట్రాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున తిరుగుబాట్లు జరుగుతున్నాయని, ఆంధ్రాలోనూ అదే జరిగితే ఎవరు బాధ్యులు? అని ప్రశ్నించారు. ఇక స్మార్ట్ మీటర్ల దోపిడీ వివరాలు వింటే మీకు షాక్ తగులుతుంది! కార్పొరేట్ కంపెనీలు నిర్దేశించిన కంపెనీల్లోనే రైతులు, వినియోగదారులు విద్యుత్ పరికరాలు కొనాలని రూల్స్ పెట్టేసి, అధిక ధరలకు దోచేసుకుంటున్నారని కె.నారాయణ వివరించారు. ఈఆర్‌సీ అనే కంపెనీతో కలిసి 63కెవి విద్యుత్ లైన్ అసలు ధర రూ.1,07,392 మాత్రమే కాగా, కొనుగోలు రేటు రూ.2,74,000కి పెంచేసి రూ.1.67 లక్షలు లూటీ చేస్తున్నారని ఆయన ఆధారాలతో సహా వెల్లడిరచారు. ఇలా డబుల్, త్రిబుల్ రేట్లతో అధిక ధరలకు అమ్మేసి, ప్రజల సొమ్మును దోచేసుకుంటున్నారని కె.నారాయణ మండిపడ్డారు. గతంలో చంద్రబాబు తీసుకున్న విద్యుత్ నిర్ణయాల వల్లే ఆయన ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. 'చంద్రబాబూ.. నువ్వు మోడీని నమ్ముకుంటున్నావు, మోడీ అదానీని నమ్ముకుంటున్నాడు. ఇలా వెళ్తే ఇరకాటంలో పడతారు. ప్రజలు కావాలా? లేక మోడీ, అదానీలకు వత్తాసు పలకాలా? తేల్చుకోండి!' అంటూ ఆయన సూటి ప్రశ్నలు సంధించారు. విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసి, స్మార్ట్ మీటర్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని, లేకపోతే ప్రజల తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వెంకటరత్నం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వేసిన బాటలోనే కూటమి నేతలు నడుస్తున్నారా? లేక ప్రజోపకరమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తారా? ఇది పాలకులు నిర్ణయించుకోవాల్సిన విషయమని హితవు పలికారు. ఈ ముట్టడి కార్యక్రమంలో వామపక్ష నేతలు పెద్ద ఎత్తున పాల్గొని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజల ఆక్రోశాన్ని ప్రభుత్వం గమనించకపోతే, మరిన్ని ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి,నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు, ఎం శివ, ఎన్ డి రవి, పద్మనాభరెడ్డి, బలరాం, మంజుల, జింక నాగరాజు, మహేంద్ర,రామకృష్ణ ,వైయస్ మనీ, రామచంద్రయ్య, వెంకటేష్, మునీశ్వర్, విజయమ్మ, ప్రమీల, నాగరాజు, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, జిల్లా నాయకులు టి సుబ్రహ్మణ్యం, జై చంద్ర, సాయి లక్ష్మి, ఆర్ లక్ష్మి, మాధవ్, బుజ్జి, నరేంద్ర, సిపిఎంఎల్ నాయకులు బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం

## ధన్వాడలో కాంగ్రెస్ నాయకులకు



**నేటిసాక్షి, నారాయణపేట, ఆగస్టు 11 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు వెంకట రాములు గారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సదాశివ రెడ్డి గారు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి గారు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పారువెల్ల మరియు గన్నేరువరం జిల్లా పరిషత్ పాఠశాల లో అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. డాక్టర్ ఉపేందర్ ఎచ్ ఎం రామయ్య,ఎఎన్ఎం భులక్ష్మి, ఎచ్ ఎం విజయ్ పాల్ రెడ్డి, ఆశ వర్కర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ ప్రేమలత ,తల్లులు, పిల్లలు, ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

# కోనేరును పరిశీలించిన అధికారులు, నాయకులు

## పడమటి ఆంజనేయస్వామి కోనేరును..



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 11 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి కోనేరు ను ఆలయ వంశపారంపర్యకర్త ప్రాణేశాచారి, అధికారులు నాయకులు సోమవారం పరిశీలించారు. రాబోయే జాతరలోపు కోనేరును భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సూచనలతో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ఏఈ నాగశివ, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, ఎ.రవి కుమార్ లతో కలిసి పరిశీలించారు. అతి త్వరలో కోనేరు సుందరీకరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దీంతోపాటు ఆలయం ముందు వర్షపు నీరు ఆగుతుండటంతో శాశ్వత పరిష్కారం దిశగా నేషనల్ హైవే సిబ్బంది తో కలిసి అనుసంధానించి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, గుర్లపల్లి భీంరెడ్డి, మందుల నరేందర్ , కల్లూరి గోవర్ధన్ , అశోక్ గౌడ్ ఆలయ సిబ్బంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బారంబావి నీటితో ఔదుంబర్ శివుడికి జలాభిషేకం



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 11 :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నారాయణపేట 16వ వార్డుకి చెందిన శివ భక్తులు బారంబావి నీటితో పాదయాత్రగా వెళ్ళి ఔదుంబర్ లో కొలువైన శివలింగానికి జలాభిషేకం చేసారు. అనాదిగా కొనసాగుతున్న ఈ ఆచారాన్ని నేటికి పాటిస్తున్న భక్తులను పేట ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ రాంపురం శివారెడ్డి గారు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి గారు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సరాఫ్ నాగరాజు గారు మరియు శివ భక్తులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# అన్నదాత కోనప్ప సుఖీభవ!






### ఐదో వసంతంలోకి కోనేరు కోనప్ప అన్నదానసత్రం

### అన్నంతో పాటు ప్రజలకు అంబలి పంపిణీ

### నేడు ప్రత్యేక పూజలు చేయనున్న కోనప్ప కుటుంబం

**నేటి సాక్షి, కొమురంభీం ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ బస్టాండ్ ఎదురుగా కోనేరు కోనప్ప ప్రారంభించిన కోనేరు నిత్య అన్నదాన సత్రం. ఎండనక, వాననక, చలి అనక, నేటితో నాలుగేళ్లు పూర్తిచేసుకుని ఐదో ఏటా కొనసాగుతున్న నిత్య అన్నదానం, అంబలి కేంద్రం. పంపిణీ కార్యక్రమం ఏదో ఒక పని మీద ప్రతిరోజు కాగజ్ నగర్ పట్టణంలో చుట్టుపక్కల ఉన్న పల్లె ప్రజలు హాస్పిటల్ పని ఏదో ఒక పని మీద కాగజ్నగర్ పట్టణానికి వస్తూ ఉంటారు ఒక పూట అన్నం తినిపించే ప్రయత్నం కోనేరు కోనప్ప చేస్తుంటారు. ఎంతో ఓపిక ప్రజల ఆకలి తీర్చాలని తపన ప్రజల పట్ల ప్రేమ కోనప్ప అభిమానం ఈ అన్నదాన సత్రం అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న అంటారు అన్నములను ఆశ్రయించే ప్రాణులు ఉంటాయి. ప్రాణ అన్నమే లేక ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోతున్నాడు అనుకోండి ఆ సమయంలో మీరు పెట్టిన అన్నం ఏదో అది మరునాటి వరకు అతని ప్రాణములు నిలబెడుతుంది ఒక వ్యక్తికి ప్రాణదానం చేసినటువంటి ఫలితం అన్నదానం చేసిన వాడికి దక్కుతోంది. పైగా ఆయన ఆ అన్నం తిని ఒక మంచి పని చేశాడనుకోండి ఇప్పుడు ఆయన మంచి పని చేయడానికి కావాల్సిన బలం మీరు పెట్టిన అన్నంలో నుంచి వచ్చింది కాబట్టి మీకు కూడా ఆయన చేసిన మంచి పని లోంచి ఫలితం వస్తుంది అంటే దయ అన్నది ఉండాలి కానీ అసలు సృష్టిలో మనిషి ఎంత గొప్ప పని అయినా చేయగలడు. కోనేరు కోనప్ప ఏర్పాటుచేసిన అన్నదానం వల్ల కొన్ని వందల మంది ఆకలి తీరుస్తుంది అన్నదాత సుఖీభవ. రాష్ట్రం.లోని. కోనేరు కోనప్ప.గురించి తెలియని వ్యక్తి లేదు ఇలాంటి కార్యక్రమాలతోనే కోనేరు కోనప్ప ప్రజల మనసులో ఎల్లకాలం ఉన్నారు కోనేరు కోనప్ప ప్రజల దీవె నలు ఎల్లవేళ మీతోనే ఉంటాయని మనస్ఫూర్తిగా నేటి సాక్షి యాజమాన్యం మరియు పాఠకులు కోరుకుంటున్నారు కార్యక్రమానికి హాజరుకానున్న దాతలు ప్రముఖులు వ్యాపారులు నాయకులు కోనేరు యువసేన సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఆరోగ్యం కోసం నేషనల్ డీ వార్మింగ్ డే



**నేటి సాక్షి ఆత్మకూరు:** మహాత్మా జ్యోతిబా ఫూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పీహెచ్‌సీ వైద్య బృందం పాఠశాలలో విద్యార్థులకు మందులు అందజేసి, తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించింది. పిల్లలు ఆటలు ఆడిన తర్వాత, తినక ముందు మరియు తిన్న తర్వాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, దీని ద్వారా నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దామెర అనిత, హెచ్.ఎస్. అస్మా, ఏటీపీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వీధుల్లో ఒక్క వీధి కుక్క ఉండొద్దు

**సుప్రీంకోర్టు!**



**నేటి సాక్షి :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలైన నేషనల్ క్యాపిటల్ రీజియన్ లోని వీధి కుక్కలను షెల్టర్లు కు తరలించాలని సుప్రీంకోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది, వీధి కుక్కల బెడద కుక్క కాటు రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండడం వల్ల ఆందోళన వ్యక్తం వ్యక్తం చేస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది, ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఉన్న అన్ని వీధి కుక్కలను గుర్తించి, వారం లోపు తరలించాలని సూచించింది,ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రజల ఆందోళ నలను ప్రతిబింబించాయి. ముఖ్యంగా రేబిస్‌తో చనిపోయిన వారిని ఎవరు తిరిగి తీసుకు వస్తారని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. వీధి కుక్కల బెడద కేవలం ఒక ఇబ్బందికరమైన అంశం మాత్రమే కాదని.. అది ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన ప్రజా భద్రతా సమస్య అని సుప్రీం కోర్టు పేర్కొంది.వీధి కుక్కలు, వాటిని పెంచుకునే ప్రజల హక్కుల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయ పడింది. కానీ మనుషుల ప్రాణాల కంటే జంతువుల సంక్షేమం ముఖ్యం కాదని కోర్టు స్పష్టం చేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏదైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

## గుడిసెలులేని రాష్ట్రంగా తెలంగాణ రేవంతన్న ధ్యేయం

**మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్**



**నేటి సాక్షి ఆత్మకూర్ :** పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో దుబాసి గౌరీ – భూపాల్ (లేట్) ఇటీవల పరకాల ఎమ్మెల్యే. రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో మంజూరు అయినా ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొని, తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలులేని ప్రజల సంతోషాన్ని చూడాలనే ముఖ్యమంత్రి రేవంతన్న ఆలోచన విధానాలను అమలు చేసేందుకు స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కంకణబద్ధులై, పరకాల నియోజకవర్గం పరిధిలో ప్రతి అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ గృహా%శీ% మంజూరు చేస్తూ, పేదవాడికి దేవుడులాగా రేవూరి ప్రకాష్ రెడ్డి నిలుస్తున్నారని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ సంచాలకులు ఇంచార్జి ఏడిఏ సైదా నాయక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి సంబంధించి సం.2025-26 లకు అర్హత గల రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ సంచాలకులు, ఇంచార్జి ఏడిఏ సైదా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన వారు(05 జూన్ 2025 వరకు భూభారతి లో డిజిటల్ సంతకం అయి ఉండాలి), ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని, సం.18-59 ఏళ్ల రైతులు ఈ నెల సోమవారం నుండి బుధవారం వరకు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని రైత-ువేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నేరుగా రైతు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు ఏ విధంగా మరణించినా(సహజ మరణం కూడా), వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందుతుందని, ఈ పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది.18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతు బీమాకు అర్హులు.అనగా 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 తేదీ మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే అర్హత. తేది 05 జూన్ 2025 వరకు కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన రైతులతో పాటు, గతంలో అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకోని రైతులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించటం జరుగుతుందని తెలిపారు.రైతు బీమా చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు : 1.దరఖాస్తు ఫారం. 2.రైతు ఆధార్ కార్డు. 3.నామిని ఆధార్ కార్డు. 4.రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 05 జున్ 2025 వ తేదీ వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పేపర్ ఉండాలని అన్నారు.ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినీని మార్చలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖస్తూ ఇవ్వగలని, దరఖాస్తు ఫారం తప్పనిసరిగా రైతు వేదికల్లోకి వచ్చి దరఖాస్తులు అందించాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
12 ఆగస్టు 2025


# ప్రతి గ్రామానికి పల్లె దావఖాన నిర్మించాల్లి

- ప్రతి గ్రామానికి పల్లె దావఖాన నిర్మించాలని వినతి పత్రం అందజేసిన నాగవత్ జీవన్ నాయక్



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల జిల్లాకలెక్టరెట్ లో నిర్వహించిన ప్రజావాణి లో ధర్మపురి నియోజకవర్గం గిరిజన సంఘం అధ్యక్షులు. నగావత్ జీవన్ నాయక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెగడపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో 100 పడక గదులు పెంచి వసతులు పెంచాలని 24 గంటలు ప్రభుత్వ అంబులెన్సు అందుబాటులో ఉంచాలని కోరుతూ అదేవిధంగా పెగడపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని ప్రతి గ్రామం లేదా MPTC పరిధిలో ఉన్నా అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకటి చొప్పున పల్లె ధవాఖాన లేదా హెల్త్ సెంటర్ ఉండాలని, SC, ST, BC, OC, ఇలా అన్ని వర్గాలలో ఉన్నా మండల ప్రజలకి పేదవాళ్ళకి వయో వృద్ధులకి గర్భిణీ లకి అని కాకుండా చిన్న పెద్ద వాళ్ళకి అందరికి ఈ పల్లె ధవాఖాన ఉంటే గ్రామంలోనే తొందర్లో వైద్యం అందుతుందని వైద్యం కోసం మండలం లేదా జిల్లా పట్టణాలకి దూరం పేద వాళ్ళకి అన్ని రకాలుగా ఇబ్బంది ఉంటుంది కాబట్టి ఈ పల్లె ధవాఖాన ఉంటే వృద్ధులకి మరియు నిరుపేద ప్రజలకి వైద్యం ఏంతో సౌకర్యకరంగా తమకి దగ్గరగా ఉంటుంది. పెగడపల్లి మండల ప్రభుత్వ ఆసుపత్రి లో రోజు వారీగా విధులు నిర్వహించుకొని డాక్టర్స్ నుంచి నర్సులు సిబ్బందులు ఇలా సాయంత్రం కాలం టైం కావడం తో వాళ్ళు విధులు నిర్వహించుకొని ఆసుపత్రికి తాళం వేసి అంత వెళ్ళిపోతారు మరియు మరుసటి రోజు ఉదయం 10 లేదా 11 గంటలకు డాక్టర్ ఆసుపత్రి సిబ్బందులు వస్తారు. కావునా రాత్రి సమయంలో మండల పరిధిలో ఉన్నా అన్ని గ్రామాల ప్రజలకి ఎవరికైనా ఏమైనా కావచ్చు అత్యవసర వైద్యం అందక రోగులు మరణించే సందర్భం ఉంటుందని పేర్కొన్నారు

# స్థానిక సమస్యలను పరిష్కరించాలి-సీపీఎం




**నేటి సాక్షి, చేర్యాల:** చుంచనకోట గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ రోజు సీపీఎం గ్రామ కమిటి ఆద్వర్యంలో గ్రామ పంచాయితి కార్యదర్శి రాజు కు సమస్యలతో కూడిన వినతిత్రాన్ని అందజేశారు.గ్రామంలో దీర్ఘకాలికంగా అనేక సమస్యలు ఉన్నాయని,వాటిని పరిష్కరించడం లో అధికారులు విపలమైనారని . గ్రామంలో ముఖ్యంగా మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఆ సమస్యను పరిష్కారం చేయాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన కానీ పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలోని మురికి కాలువలలో చెత్త చెదారం నిండి దోమలకు, ఈగలకు నిలయాలుగా మారాయని,వాటితో గ్రామం లోని ప్రజలకు అంటూ వ్యాధులు ప్రబాలుతున్నాయని ఆయన ఆరోపించారు.ప్రజలు తాగే మంచి నీటి ట్యాంకు ను కడగకపోవడం వలన నీళ్లలో పురుగులు వస్తున్నాయని, అవే నీటిని ప్రజలు తాగడం వలన వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురౌ తున్నారాని ఆయన తెలిపారు. నీళ్ల ట్యాంకు ను ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో కడిగి ట్యాంకు ను శుభ్రం చేయాలని అయన డిమాండు చేశారు, గ్రామంలో విది లెట్లు లేకపోవడం వలన పూర్తి అంధకారం నెలకొందనీ,దీనితో రాత్రి పూట ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామంలో గ్రామ దేవతల (బోనాలు):పండుగలు జరగబోతున్నాయని వాటిని దృష్టి లో పెట్టుకొని వెంటనే గ్రామంలో విది లేట్లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు, గ్రామం లో ఎక్కడ చూసినా పిచ్చి గడ్డి విపరీతంగా పెరిగిందని పిచ్చి గడ్డి నివారణకు గడ్డి మందు కొట్టలన్నారు,ముఖ్యంగా గ్రామం లో ఉన్నటువంటి గ్రామ పంచాయితి కి సంబంధించిన వాటర్ ప్లాంట్ నిర్వహణలో అనేక లోపాలు ఉన్నాయని, వాటర్ ఫిల్టర్ కావడం లేదని అయన ఆరోపించారు, ఇప్పటి కైన అధికారులు గ్రామాని సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అయన డిమాండు చేశారు లేనిచో CPM పార్టీ ఆద్వర్యంలో గ్రామ ప్రజలందరినీ ఏకం చేసి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ వినతి పత్రం ఇచ్చినవారిలో పార్టీ సభ్యులు గుడ్ల రవి,తరిగొప్పుల సిద్దులు, బూడిద కనకయ్య, చెవిటి సిద్దులు, పండుగ మల్లయ్య, తడ్కపల్లి యాదవ్వ,ఆలేటి ఐలవ్వ,పండుగ తదితరులు పాల్గొన్నారు

# అద్భుతమైన విజయాన్ని అందుకున్న అమరావతి రాయల్స్

- రెండవ స్థానంలో అమరావతి రాయల్స్ టీం
- రెండు విజయాలు సాధించిన అమరావతి రాయల్స్ టీం ను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** మొదటి మ్యాచ్లోనే విజయం సాధించి మంచి దూకుడు మీదున్న అమరావతి రాయల్స్ రెండవ మ్యాచ్ లోనూ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సోమవారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో మధ్యాహ్నం అమరావతి రాయల్స్, తుంగభద్ర వారియర్స్ మధ్య ప్రారంభమైన మ్యాచ్లో టాస్ గెలిచిన అమరావతి రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్స్ ఆరు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది,అమరావతి రాయల్స్ బౌలర్లలో మల్లికార్జున్, కార్తీక్ లు చెరో రెండు వికెట్లు తీయగా,అయ్యప్ప,వినయ్ కుమార్ లు తలొక వికెట్లు తీశారు.189 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హనుమ విహారి టీం ఆదిలో కొంచం తడబడి వెంట వెంటనే మూడు వికెట్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న అమరావతి రాయల్స్ టీం ను రాహుల్ (61) సందీప్(33) లు ఆదుకొనే ప్రయత్నం చేశారు.చివరిలో బ్యాటింగ్ దిగిన పాండురంగరాజు (42),ప్రసాద్(39) లు మెరుపులు మెరిపించి నాటౌట్ గా నిలిచి జట్టును విజయ తీరానికి చేర్చారు.దీంతో అమరావతి రాయల్స్ పాయింట్స్ టేబుల్ ల్లో రెండవ స్థానానికి ఎగబాకింది.వరుసగా విజయాలు సాధించుకుంటూ వస్తున్న అమరావతి రాయల్స్ క్రికెట్ టీం ను టీమ్ ఓనర్ అన్నం సతీష్ ప్రభాకర్ తో పాటు పలువురు అభినందించారు.

# ఎండపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్ కెటాయించాలి

## మారం జలేంధర్ రెడ్డి



**నేటి సాక్షి ఎండపల్లి(రియాజ్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ ప్రెస్ బస్ స్టాప్ పాయింటును కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎండపల్లి తాజా మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ తో పాటు పలువురు పాల్గొని మాట్లాడుతూ.. ఎండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ ప్రెస్ బస్ స్టాప్ పాయింట్ ఏర్పాటుతో పాటు శాశ్వత బస్టాండ్ తప్పక నిర్మించాలని, ఎక్స్ ప్రెస్ పాయింట్ లేకా మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే పాయింట్ ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఇందుకు సంబందించిన విజ్ఞాపన పత్రంను సోమవారం జగిత్యాల జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, టీజీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు సమర్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 11 :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతామని ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీ హంసవాహిని స్కూల్లో సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతులు కాళ్లు కడగకుండా ఆహారం తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జనలు చేయడం ద్వారా అపరిశుభ్రత తదితర కారణాలతో నులి పురుగు వ్యాప్తి చెంది పిల్లలలో రక్తహీనత, పోషక ఆహార లోపం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వీటి నివారించడానికి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఏదేని కారణంతో మాత్రలు తీసుకొని వారు ఈ నెల 18న మరోసారి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ దేవి కిష్టారెడ్డి, ఆశ కార్యకర్త రేణుకా, ఉపాధ్యాయులు నమ్రత, విజయ, అమల, షమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నాగుర్ల



**నేటి సాక్షి ఆత్మకూరు :** హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలం, గోపాల్పూర్ గ్రామానికి చెందిన కాంటు వారి కల్యాణి - శివాజీ దంపతుల పుత్రిక దాక్షణ్య నూతన వస్త్ర, ఫల మరియు పుష్పాలంకరణ కార్యక్రమానికి విచ్చేసి చిన్నారిని లితెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు జెండా రాజేష్,లడే గోపాల్, ఆనందరావు, రాజేశ్వరరావు, సదాశివరావు, శ్రీనివాస్, శివాజీ,సత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలకు తాత్కాలిక మరమ్మతులు



**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి నుండి మల్లంపేట వరకు ఉన్న అటవీ ప్రాంతంలో గుంతలు ఏర్పడడంతో వాహనాల ఇబ్బందుల దృష్ట్యా మాజీ జెడ్పిటిసి సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలిసి రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో కంకర చిప్స్ పోసి గుంతలు పూడ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అటవీ అనుమతులు ఇప్పించాలని విన్నవించడం జరిగిందని అటవీ శాఖ అనుమతులు వచ్చేవరకు తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు తప్పవని అన్నారు.వీరితో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,ఒడిల రాజన్న,లింగాగౌడ్,గాలి మధు,తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క మాత్రతో నులి పురుగులకు చెక్



**నేటి సాక్షి,వేమనపల్లి :** శరీరంలోని పేగుల్లో చేరిన నులిపురుగులకు ఒక్క ఆల్ బెండజోల్ మాత్రతో చెక్ పెట్టవచ్చని డాక్టర్ రాజేష్ అన్నారు.సోమవారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా నీల్వాయి కేజీబీవి, వేమనపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల, విద్యానిధి పాఠశాలలో విద్యార్థులందరికి ఆల్ బెండజోల్ మాత్రలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో ఎక్కువగా నులిపురుగులు ఉంటాయని వాటి వల్ల రక్తహీనత నీరసం కడుపునొప్పి కడుగుతాయని ప్రతి ఒక్కరూ నులు పురుగులు నివారణకు మందులు వాడి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు.వీరితో హెల్త్ అసిస్టెంట్ ఎం.లింగయ్య, సూపర్ వైజర్ అపరంజి ఎఎన్ఎం రాజ్యలక్ష్మి, సునీత ఇన్చార్జి హెచ్ఎం జ్ఞానేశ్వర్, ఎస్ఓ మయూరి ఉపాధ్యాయులు గాడిపెల్లి సుధీర్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16 మంగళవారం
12 ఆగస్టు 2025

# పోడు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :**పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు బ్యాంక్ అధికారుల నుండి నిరాశే ఎదురయింది.వేమనపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు ఆదివాసి రైతులను బ్యాంక్ చుట్టు తిప్పుకొని చివరికి పోడు రైతులకు ఎవ్వరికీ కూడా లోన్ ఇవ్వమని తేల్చి చెప్పడాన్ని తీవ్రంగ ఖండిస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవంలో బాగంగా మండల అధ్యక్షులు మడే మధునయ్య జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం మాట్లాడుతూ పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని రెండు సంవత్సరాల కాలంగా బ్యాంకు,ఇతర అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం సరికాదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు అడవి నుండి దూరం చేయడం కోసం జీవో నంబర్49 పులులను సంరక్షిస్తున్నామని పేరుతో ఆదివాసులను వెలిగొట్టే కుట్రలు చేస్తున్నారు.ఆదివాసులు ఎదురు తిరగడంతో కొంతకాలం నిలిపివేశారు.పూర్తిగా రద్దు చేయాలని అలాగే ముల్కలపేట గ్రామంలో పట్టు పురుగులను పెంచుతున్న ఆదివాసి రైతులను భయ భ్రాంతులకు గురి చేసి చెట్లపై ఉన్న పట్టుపురుగులను చంపివేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా ఆదివాసుల గ్రామాల్లో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వీరితో మడే మదనయ్య, కొండపల్లి వెంకన్న, మర్మల నాగమల్లు, కమల, అలం మల్లయ్య, పార్వతి పుల్లయ్య, భీమయ్య, మల్లేష్, పోశం స్వరూప వివిధ గ్రామాలలో వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టర్ కార్యాలయంలో

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మరియు జిల్లా ప్రాథమిక. వ్యవసాయ సహకార సంఘం అధికారులతో మరియు నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని. రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి.జిల్లాకు సంబంధించిన రైతాంగం మొత్తం యూరియా విషయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం దృష్ట్యా సోమవారం రోజున జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు,సహకార సంఘ సంస్థల అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించడం జరిగింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు నెల వరకు 23వేల 3 వందల మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా గ్రామాల్లో రైతులకు అందజేయడం జరిగింది.పోయిన ఏడాది నుండి ఇప్పటి వరకూ సుమారు 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీల ద్వారా రైతాంగానికి అందజేయడం జరిగింది.ఇంకా 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా గోదాములో నిల్వ ఉందని అన్నారు.ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడటం జరిగింది,డిల్లీ పర్యటన సందర్భంగా అక్కడ కేంద్ర శాఖ మంత్రివర్యులను కలవడం జరిగింది.చైనా నుండి ముడి సరుకు దిగుమతి కొంత ఆలస్యం కావడం వల్ల ఇట్టి సమస్య ఏర్పడటం జరుగుతుందని కేంద్ర మంత్రి చెప్పడం జరిగింది.రైతులకు యూరియా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానిది అన్నారు.రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు.ప్రతి రైతుకు సరిపడ యూరియా అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సరిపడ ఎరువుల అందుబాటులో ఉన్నాయి వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘం అధికారులు రైతుల పట్ల ఆప్యాయతగా సానుకూలంగా రైతులతో మాట్లాడాలి ఒకటి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ వస్తుంటాయి లేవు అనకూడదు రైతులతో అధికారులతో ఆదేశించిన జిల్లా కలెక్టర్

# విద్యార్థుల మానసికాభివృద్ధికీ పరిశుభ్రత అవసరం

- నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా వైద్య అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వైద్య అధికారులతో కలిసి నులిపురుగుల నివారణ మాత్రలను అందజేసారు. అనంతరం మంత్రి మాట్లాడు తూ పిల్లలు నిత్యం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, తిన్నాప్పుడే కాదు,ఆడిన తర్వాత, టాయిలెట్ వెళ్లిన తర్వాత కూడా శుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం వల్ల అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, ముఖ్యంగా నులి పురుగుల వల్ల వ్యాపించే వ్యాధుల నివారణలో పరిశుభ్రత కీలకం అని అన్నారు.అదే విధంగా ప్రతి ఇంట్లోనూ, పాఠశాలల్లోనూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలను సమర్థ వంతంగా వినియో గించుకుని సకాలంలో టీకాలు వేయించు కోవాలని ఆరోగ్యంతో పాటు విద్యార్థుల మానసి కాభివృద్ధికీ పరిశుభ్రత అవస రమని ఆరోగ్యంగా ఉ న్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలరు" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

## మా స్నేహితుడు కుటుంబానికి మేమంతా -1996-97 టెన్త్ బ్యాచ్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన వీరబత్తిని శ్రీనివాస్ మరణించడంతో వారికీ 1996-97 టెన్త్ బ్యాచ్,కి సంబంధించినవారందరి సహకారంతో చెవుల మద్ది గంగాధర్ రజినీకాంత్ రమణ సట్టా సురేష్ వి గంగాధర్ ఆధ్వర్యంలో 100000 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కింద వారి కూతురు గిస్మ పేరుమీద డిపాజిట్ చేయడం జరిగింది.అంతర్గత ఐక్యతకు, పరస్పర సహాయ సహకా దాలకు ఒక అద్భుతమనే చెప్పాలి.1996-97 టెన్త్ బ్యాచ్ చేపట్టిన ఈ విధానం ఇతర బ్యాచ్ వాళ్లకు ఆదర్శం కావాలని, ఇటువంటి వెల్ఫేర్ సమితులను ఏర్పాటు చేసి, కష్టాల్లో ఉన్న తమ సహచరులకు, వారి కుటుంబాలకు అండగా నిలవాలని పలువురు సూచిస్తున్నారు.


# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ

## తనిఖీ చేసిన జగిత్యాల డిఎస్పి రఘుచందర్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను జగిత్యాల డిఎస్పి డి రఘుచందర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణను, రికార్డ్స్ ను పరిశీలించారు వారి వెంట టౌన్ సిఐ కరుణాకర్ పాల్గొన్నారు. దీనిలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, వారి సిబ్బందికి ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పాటించవలసిన జాగ్రత్తలను ట్రాఫిక్ పాయింట్ల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, విజిబుల్ పోలీసింగ్ సంబంధించి పలు సూచనలు చేశారు

# ఎల్ వో సి అందజేసిన మంత్రి



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపెల్లి మండలము వెంగాళాయిపేట గ్రామానికీ చెందిన మొహమొద్ మునీరాబేగం w/o, బాషుమియా అనారోగ్యం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా వారి కుటుంబ పరిస్థితిని వెంగాళాపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ కి తెలియజేయగ వెంటనే స్పందించి వారికీ రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసి చెక్కును మంజూరు చేయడం జరిగింది. ఈ రోజు వారి కుమారుడు రెహ్మాన్ కు వెంగాళాయిపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు కడారి తిరుపతి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో వారితో పాటు వెంగాళాయిపేట amc డైరెక్టర్ చెట్ల కిషన్ పాక్స్ డైరెక్టర్ తోట మల్లేశం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కుంచె రాజేందర్ నాడెం రవి తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా మొహమ్మద్ గౌస్ బాబా గందోత్సవం

## దేవరకద్రలో ఒంటె, అశ్వాలపై గంధం ఊరేగింపు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో కొలువుదీరిన హజరత్ మొహమ్మద్ గౌస్ బాబా గందోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 10న గౌస్ బాబా దర్గా 5వ ఉరుసు వేడుకలు ప్రారంభమయ్యాయి.బాబా గంధాన్ని ఒంటే, అశ్వాలపై పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. బాబా గందోత్సవ ఊరేగింపుకు పట్టణ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. బ్యాండ్ వాయిద్యాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. ప్రతి ఏడాది బాబా గందోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా గందోత్సవాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను సజ్జాదే నశిన్ మొహమ్మద్ మగ్దూం బాబా సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డైనేజీ సమస్యలు,

## కార్పొరేటర్ ను కలిసిన కాలనీవాసులు



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 12 :** సోమవారం రామంతపూర్ డివిజన్‌లోని సత్యా నగర్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ను కలుసుకున్నారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి సత్యా నగర్, శ్రీనగర్ కాలనీ, భవాని నగర్ లో పర్యటించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సత్యా నగర్‌లో డ్రైనేజీ పనులు ఎక్కువ భాగం ఇప్పటికే సాంక్షన్ అయ్యి, పనులు జరుగుతున్నాయని మిగిలిన భాగం కూడా త్వరలోనే సాంక్షన్ చేయించి, పనులు ప్రారంభిస్తాం అని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్‌తో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ లోకి పారడం ప్రారంభమైన వాగు

## ప్రాజెక్టులో 28 ఫీట్లకు చేరిన నీటిమట్టం

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 11 :** మహబూబ్ నగర్ లోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ లోకి పెద్ద వాగు పారడం సోమవారం సాయంత్రం ప్రారంభమైంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే కోయిలకొండ వాగు పారడం ప్రారంభమైంది. అంతేకాకుండా జూరాల నుండి కూడా ప్రాజెక్టులోకి కృష్ణా జలాలను తరలిస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వసామర్థ్యం 32.5 ఫీట్లు. అయితే ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 28 ఫీట్లకు చేరింది.